Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,చర్మవ్యాధులతోపాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :23 సంచిక :100 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు ఆదివారం 27 జులై 2025 పేజీలు :12 వెల రూ5 /-


### దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి,

# మేనేజ్మెంట్ పాలిటిక్స్...

## జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవంలో సీఎం రేవంత్ ఉద్బోధ

**హైదరాబాద్, జులై, 26:** నాటి ఐడియాలజికల్ పాలిటిక్స్ పోయి ఇవాళ స్విగ్గీ పాలిటిక్స్ వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి. దేశ రాజకీయాల్లో సైద్ధాంతిక రాజకీయాలు పోయి, మేనేజ్మెంట్ పాలిటిక్స్ కీరోల్ ప్లే చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. కార్యకర్తలు పోయి వాలంటీర్ వ్యవస్థ వస్తోందన్నారు. కార్యకర్తలు లేని రాజకీయాలు దేశ భవిష్యత్ కు ప్రమాదకరమన్న రేవంత్.. యూనివర్సిటీలలో విద్యార్థి రాజకీయలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అన్నారు.దేశ రాజకీయాల్లో ధన ప్రవాహం తగ్గించాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్షాలు సహేతుకమైన సూచన చేస్తే తీసుకోవడానికి మాకు ఇబ్బంది లేదని రేవంత్ స్పష్టం చేశారు. అందుకే తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు శాసనసభ నుంచి ఎవరినీ సస్పెండ్ చేయలేదని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు. దేశ రాజకీయాల్లో జైపాల్ రెడ్డి ఒక నిలువెత్తు శిఖరం అని కొనియాడిన రేవంత్ రెడ్డి.. పీవీ, జైపాల్ రెడ్డి లాంటి వారి స్ఫూర్తి తెలంగాణ రాజకీయాల్లో ఉండాలని ఆకాంక్షించారు. 'జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు' ప్రదానోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక అంశాలపై కూలంకషంగా మాట్లాడారు. విద్యార్థి నాయకుడిగా, శాసన సభ్యుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా



వివిధ హోదాల్లో జైపాల్ రెడ్డి గారు పని చేసి, దేశానికే తలమానికమైన పనులు చేశారని చెప్పారు.

**అలా అని సోనియాగాంధీ నాతో చెప్పారు**

స్వర్గీయ జైపాల్ రెడ్డి గొప్పతనం గురించి చెబుతూ సీఎం రేవంత్ ఇంకా ఏమన్నారంటే.. '1969 లో తొలిసారి కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. నాలుగుసార్లు శాసనసభ్యుడిగా, 5 సార్లు లోక్ సభ సభ్యుడిగా, 2 సార్లు రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేశారు. పెట్రోలియం శాఖ నిర్వహిస్తున్న సమయంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ప్రసార భారతి చట్టాన్ని దేశానికి అందించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర ఉండాలని ఆయన విశ్వసించి ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. పార్లమెంట్ లో రాణించిన వారి నుంచి మేధావుల వరకు ఎవరితోనూ జైపాల్ రెడ్డి గారితో వ్యక్తిగత వైరం లేదు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా దేశ రాజకీయాల్లో బలమైన ముద్ర వేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి గారు. చివరి శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన కృషి చేశారు. పరిపాలనలో తీసుకురావాల్సిన మార్పులపై జైపాల్ రెడ్డి ఎక్కువ ఆలోచించేవారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కల్వకుర్తి ప్రాంతంలో విద్యుత్ అవసరమని గుర్తించి అభివృద్ధికి బాటలు వేశారు. రాజకీయాలలో ధన ప్రవాహం తగ్గించాలని ఆయన ప్రయత్నించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన పాత్ర లేకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేది కాదు. చర్చ లేకుండానే పార్లమెంట్ లో తెలంగాణ బిల్ ఆమోదించేలా జైపాల్ రెడ్డి ప్రత్యేక పాత్ర పోషించారు. జైపాల్ రెడ్డి గారి చొరవతోనే తెలంగాణ ఏర్పాటు చేశామని సోనియా గాంధీ ఒక సందర్భంలో నాతో చెప్పారు. కాంగ్రెస్ ను వీడినా, తిరిగి కాంగ్రెస్ లో చేరినా సైద్ధాంతిక విభేదాలే తప్ప.. పదవుల కోసం ఆయన పార్టీలు మారలేదు. ' అని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

### ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై మండిపడ్డ

## సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి




**హైదరాబాద్ జూలై 26:**కౌశిక్ రెడ్డి రూపంలో కల్వకుంట్ల కుటుంబానికి కొత్త కుక్క దొరికిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి మండిపడ్డారు.కౌశిక్ రెడ్డి కుక్కతో ఎట్లపడితే అట్లా మోరిగిస్తున్నారుకేసీఆర్ ఇంట్లో పడుకొని కొన్ని కుక్కలను పంపిస్తుండు ఎమ్మెల్యే అయి మతి భ్రమించి ఏమి మాట్లాడుతుండో అర్థం కాట్లేదునోరు అదుపులో పెట్టుకోక పోతే సన్నబియ్యం తింటున్న ప్రజలు బట్టలూడదీసి కొడతారు,రేవంత్ రెడ్డి గురించి మాట్లాడితే ఆర్టీసీలో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలు బట్టలూడదీసి ఉరికిచ్చి కొడతారని హెచ్చరించారు.తెలంగాణ యువత ఏకమై నీ లాంటి బిచ్చపు కొడుకులను ఉరికిచ్చి కొడతాంబయట తిరిగితే మా ఎక్కడ దొరికితే అక్కడ ఉరికిచ్చి కొడతారుముక్య మంత్రి ,మంత్రులు ఆపినా ప్రజలు ఆగరుస్పెషల్ హాకర్స్ ను పెట్టి పోన్ ట్యాపింగ్ చేస్తున్నారు అంటుండు16మంది ని రుజువు చేస్తా అంటుండురుజువు చెయ్ కేటిఆర్ బయట పెడతాడో ఎవరు బయట పడతాడో తెలుస్తదినీలాంటి సన్నాసుల గురించి హ్యాకింగ్ చేస్తామామీకే గతి లేదు మీ ఫోన్ ట్యాపింగ్ చేయాల్సిన ఖర్మ మాకేం పట్టిందిహాకర్స్ ను పెట్టి దుకాణం పెట్టింది మీ నీకు బిస్కెట్స్ వేస్తున్న అన్న కేటిఆర్ దికౌశిక్ రెడ్డి బతుకేందో తెలంగాణ ప్రజలకు తెలుసుకాంగ్రెస్ ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి ,మంత్రులు ఏ విధంగా పని చేస్తున్నారో అందరికి తెలుసు18గంటలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

## రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదు

**మాజీ మంత్రి హరీష్ రావు**



**హైదరాబాద్ జూలై 26:** సిఎం రేవంత్ రెడ్డికి నిద్రలో కూడా మాజీ సిఎం కెసిఆర్ గుర్తుకు వస్తున్నారని మాజీ బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. గోదావరి– బనకచర్లకు కలిగే నష్టంపై బిఆర్ఎస్వీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చ సందర్భంగా హరీష్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏనాడు జై తెలంగాణ అనలేదని, రేవంత్ ఎక్కడ మాట్లాడినా కెసిఆర్ పేరును ప్రస్తావిస్తున్నారని విమర్శించారు.ఉద్యమ గుర్తులు, చరిత్ర చెరిపేసే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని, రేవంత్ రెడ్డి పాలనలో నీళు ఆంధ్రాకు.. నిధులు దిల్లీకి పంపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బిజెపి, చంద్రబాబు నాయుడు కలిసి రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారని హరీష్ రావు ధ్వజమెత్తారు. ప్రజలకు వాస్తవాలు చెప్పాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, కృష్ణా, గోదావరి జిల్లాల్లో వాటాను కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. గురుశిష్యులు కలిసి తెలంగాణకు చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తానని హరీష్ రావు పేర్కొన్నారు

### ప్రజల సమస్యలను

# రేవంత్ పట్టించుకోవాలి

**బీజపీ ఛీఫ్ రామచంద్రరావు**

**మహబూబ్ నగర్:**నాకు రాజకీయ భిక్ష పెట్టింది పాలమూరు జిల్లా. పాలమూరు జిల్లా మేధావులు, ప్రజల పట్ల నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కార్యకర్తల సమ్మళనంలో అయన మాట్లాడారు.రాంచందర్ రావు మాట్లాడుతూ బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా నన్ను మొట్టమొదటిసారిగా గెలిపించారు. రెండోసారి స్వల్ప మెజారిటీతో ఓటమి చెందాను. గెలుపు–ఓటములు రాజకీయాల్లో సాధారణం. కానీ గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో ఉండటం ముఖ్యం. నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు తరచూ వచ్చేవాడిని. ఇక్కడి ప్రజలు, కార్యకర్తలతో నాకు మంచి అనుబంధం ఉందని అన్నారు.మహబూబ్ నగర్ జిల్లా అంటేనే వర్షాలు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ఈ రోజు నా పర్యటనలో వర్షంతో భగవంతుడు ఆశీర్వదించడం ఆనందంగా ఉంది. మహబూబ్ నగర్ జిల్లాను వలసల జిల్లా



అంటుండేవారు. కేసీఆర్ ప్రభుత్వం వలసలు తగ్గేలా అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పింది, కాంగ్రెస్ కూడా వలసలు నివారిస్తామన్నది. కానీ ఇప్పటికీ పాలమూరు నుంచి బాంబేకు వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. మహబూబ్ నగర్ జిల్లాలోని నెట్టెంపాడు, జూరాల ప్రాజెక్టుల పెండింగ్ పనులను పూర్తిచేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత. కానీ 19 నెలలు గడిచినా, ఆయన ఇక్కడి సమస్యలపై మాట్లాడడం లేదు. రేవంత్ రెడ్డి పదేపదే ఢిల్లీకి వెళ్తున్నారు. ఆస్కార్ అవార్డుకా లేదా భాస్కర్ అవార్డుకో దేనికోసం వెళ్తున్నారో కాని అది ఆయన ఇష్టం. కాని ప్రజల సమస్యలు పట్టించుకోవాలని అన్నారు.తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు. కానీ వారి సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించింది. కాంగ్రెస్ చేసిన కుల గణన ప్రకారం బీసీలు 46 శాతం ఉన్నారని చెప్పారు. కానీ అందులో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటున్నారు. అందులో కూడా 10 శాతం ముస్లిం రిజర్వేషన్లు కలిపి బీసీలకు కేవలం 36 శాతమే ఇచ్చే కుట్రచేస్తోంది. ఇది బీసీలను దగా చేసినట్లే. బిజెపి అధికారంలోకి వస్తే మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తాం. బీసీలకు న్యాయం చేస్తాం. 1947 నుండి ఇప్పటివరకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కానీ, తెలంగాణలో కానీ, కాంగ్రెస్ పార్టీ ఒక్క బీసీని కూడా ముఖ్యమంత్రిగా నియమించలేదు. మోదీ కన్వర్టెడ్ బీసీ అని రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు. కానీ మత మార్పిడులు ఉండొచ్చు, కుల మార్పిడులు ఉండవని ఆయన తెలుసుకోవాలి.

### ఒక అభ్యర్థి

# ఒకే నామినేషన్!



**ఒకేసారి జడ్పీటీసీ ఎంపీటీసీకి పోటీ చేయటానికి నోచాన్స్**

**కుటుంబంలోని ఓటర్లు అందరికీ ఒకే పోలింగ్ బూత్‌లో ఓటు హక్కు**

**ఎంపీటీసీ కి గులాబీ, జడ్పీటీసీ ఎన్నికకు తెలుపు బ్యాలెట్ పేపర్లు.**

**స్థానిక ఎన్నికల్లోనూ నోటా**

**జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు**

**హైదరాబాద్:**గతంలో ఒక అభ్యర్థి అనేక పదవులకు పోటీచేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు ఒక అభ్యర్థి ఒక్క పదవికే పోటీపడాలనే నిబంధనను తీసుకురానున్నట్లు సమాచారం. ఒక అభ్యర్థి ఒకేసారి జడ్పీటీసీ, ఎంపీటీసీ పదవులకు పోటీచేసే అవకాశమూ ఈసారి ఉండబోదని తెలుస్తున్నది. ఇలా ఈసారి స్థానిక ఎన్నికల్లో అనేక కొత్త నిబంధనలను అమలు చేయనున్నారని తెలుస్తున్నది. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ల చిక్కుముడి వీడకపోయినా, షెడ్యూల్ ఎప్పుడొచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో రూపొందించిన ఓటర్ల జాబితా ఆధారంగా పంచాయతీలు, వార్డులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను విభజించారు. చనిపోయినవారి పేర్లను తొలగించి, కొత్తగా ఓటర్లను చేర్చి నూతన జాబితాను రూపొందించారు.కొత్తగా నోటాను తీసుకొస్తున్నారు. 2004 నుంచి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో మాత్రమే అమలులో ఉన్న నోటా ఇప్పుడు స్థానిక ఎన్నికల్లోనూ అమలు చేయనున్నారు. ఈ మేరకు బ్యాలెట్ పేపర్లలో నోటాను ముద్రించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఎన్నికల అధికారులు ఇప్పటికే ఆదేశాలు జారీచేశారు. ఎంపీటీసీ పోలింగ్ కోసం గులాబీ, జడ్పీటీసీ ఎన్నిక కోసం తెలుపు రంగు బ్యాలెట్ల పేపర్లను సిద్ధం చేస్తున్నారు. గతంలో మండలం యూనిట్ తీసుకున్నందున ఒక కుటుంబంలో నలుగురు ఓటర్లు ఉంటే కొన్నిసార్లు వారి ఓట్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉండేవి. ఈసారి గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నందున కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ బూత్ పరిధిలో ఓటు వేసేలా చర్యలు తీసుకోనున్నారు. కుటుంబ సభ్యుల ఓట్లన్నీ ఒకే వార్డులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

**ఎన్నికల నాటికి కొత్త ఓటర్లకు చాన్స్:**

ఎన్నికల నాటికి కొత్త ఓటర్ల చేరిక, ఉన్నవారిలో మార్పులు, చేర్పులకు దరఖాస్తులను ఆహ్వానిస్తే వారి వివరాలతో వార్డుల వారీగా అనుబంధ జాబితానూ రూపొందిస్తారు. బ్యాలెట్ బాక్స్‌లు, బ్యాలెట్ పత్రాలను అధికారులు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. గతంలో ఉన్న బ్యాలెట్లు, సీళ్లను పరిశీలించాలని ఇప్పటికే పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన ఆదేశించారు. ఎంతమంది ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఆర్వోలు, సహాయ రిటర్నింగ్ అధికారులు ఏఆర్వోలు, పోలింగ్ సిబ్బంది అవసరమని గుర్తించిన వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచారు. ఒక్కో పోలింగ్‌స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ అధికారితోపాటు నలుగురు అధికారులను నియమించనున్నారు.కలెక్టర్ల కు ఎస్ఈసీ ఆదేశాలు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఎస్ఈసీ,ఆదేశాలను జారీచేసింది. ఎన్నికల కోసం జిల్లా స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించింది. ఈ మేరకు తాజాగా జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులను జారీచేసింది. బ్యాలెట్ బ్యాక్సులు, పోలింగ్ సిబ్బంది, కావాల్సిన సామగ్రి, ఇతర సమాచారాన్ని నిర్ణీత ఫార్మాట్‌లో పంపించాలని ఆదేశాల్లో పేర్కొన్నది.

## కిషన్ రెడ్డి మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి

**ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్ కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య లకు ఇవ్వండి: మంత్రి పొన్నం ప్రభాకర్ హితవు**



**కరీంనగర్ జూలై 26:**రిజర్వేషన్లకు వ్యతిరేకంగా కరుడుగట్టిన బడుగు బలహీన వర్గాల వ్యతిరేకి రామచంద్ర రావు ను బిజెపి అధ్యక్షుని చేశారు ముందు మీరు మీ ఆలోచన విధానాన్ని మార్చుకోండి కిషన్ రెడ్డి ముందు మీ మంత్రి పదవికి రాజీనామా చేసి అరవింద్ కి, ఈటల రాజేందర్, ఆర్ కృష్ణయ్య లకు ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం కరిమ్నాగార్లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సామాజిక న్యాయానికి కాంగ్రెస్ పార్టీ ఛాంపియన్కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీలకు మైనార్టీలకు అవకాశాలను ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసారు..బలహీన వర్గాల ముఖ్యమంత్రి ప్రకటించిన బిజెపి కనీసం శాసనసభ పక్ష నాయకుని కూడా బీసీలకు ఇవ్వలేకపోయింది ఉన్న బలహీన వర్గాల అధ్యక్షుడు బండి సంజయ్ ని అకారణంగా తొలగించి.. వేరే వాళ్ళని నియమించారుఇటీవల ఐదు శాసనమండలి ఖాళీలకు అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం జరిగేలా బడుగు బలహీన వర్గాలకు కేటాయించారు మా ప్రభుత్వం ఇటీవల ముగ్గురు మంత్రులను సామాజిక న్యాయం ద్వారా కేటాయించారు వాళ్ళకి ఈ మంత్రి పదవి ఇచ్చి తర్వాత మమ్మల్ని ప్రశ్నించండి ఆనాడు మండల్ కమిషన్ వస్తే కమండల్ తీసుకొచ్చారు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తే పాయల్ శంకర్ లాంటి వాళ్లు శాసనసభలో మద్దతు తెలిపితే వాళ్ల ఆటలు నడవకుండా అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు

వార్తాతరంగాలు



# సంపాదకీయం


## ప్రపంచ శాంతికి అమెరికా ముప్పు

అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణిం చారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మా నాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమాన వీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ము తోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రధమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వం టివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమ య్యాయి. ప్రపం చానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా నిర్మొహమా టంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరి స్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవ డంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదా యక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజ పేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విష యంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకో లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకో వాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

# నేడు అబ్దుల్ కలాం వర్ధంతి

**భారతదేశ మిస్సైల్ మ్యాన్ మన అబ్దుల్ కలాం**

భారతదేశ మిస్సైల్ మ్యాన్ మన అబ్దుల్ కలాం.. భారతదేశంలో ఉన్న అతికొద్దిమంది గొప్ప శాస్త్రవేత్తల్లో ఏపీజే అబ్దుల్ కలాం ఒకరు. ఈయన పూర్తి పేరు.. డాక్టర్ అవుల్ ఫకీర్ జైనుల్లాబ్దీన్ అబ్దుల్ కలామ్. ఈయన 1931, అక్టోబర్ 15వ తేదీన తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు అషియమ్మ జైనుల్లాబ్దీన్, జైనుల్లాబ్దీన్ మరకయార్. ఓ మధ్యతరగతి ముస్లిం కుటుంబంలో పుట్టిన ఆయన 1958లో మద్రాస్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ ఎం) నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పుచ్చుకున్నారు. పట్టభద్రుడైన తర్వాత ఆయన భారతదేశపు రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డి.ఆర్.డి.ఒ)లో ఒక విఫలమైన హొవర్ క్రాఫ్ట్ ప్రాజెక్టు మీద పనిచేయడానికి చేరారు. 1962లో భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో చేరారు. అక్కడ ఆయన ఇతర శాస్త్రవేత్తలతో కలసి అనేక కృత్రిమ ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించారు. రోహిణి ఉపగ్రహాన్ని జూలై 1980లో విజయవంతంగా భూమి సమీప కక్ష్యలోకి వదిలిన భారతదేశపు తొలి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం (ఎస్ఎల్వి-%×××%)ని అభివృద్ధి చేయడంలో ప్రాజెక్టు డైరెక్టరుగా ఆయన కృషి ఎంతో ఉంది. 1982లో, ఆయన డీఆర్డీవో డైరక్టరుగా తిరిగి బాధ్యతలు చేపట్టి గైడెడ్ మిస్సైల్స్‌పై దృష్టి కేంద్రీకరించారు. అగ్ని, పృథ్వి క్షిపణి మిస్సైళ్ళ అభివృద్ధి చేసి ప్రయోగించడంలో కీలక పాత్ర పోషించారు. అంటే దేశానికి తొలి మిస్సైల్‌ను అందించిన ఘనత ఆయనదే. అందుకే ఆయనకు "మిస్సైల్ మాన్" అనే పేరు కూడా వచ్చింది. ఆ తర్వాత జూలై 1992లో దేశ రక్షణ




మంత్రికి సాంకేతిక సలహాదారుగా నియమితులయ్యారు. అలాగే, భారత ప్రభుత్వానికి ప్రధాన సాంకేతిక సలహాదారుగా కేబినెట్ హొదాలో కొనసాగారు. అబ్దుల్ కలాం కృషి ఫలితంగా 1998లో పోఖ్రాన్-%××% అణుపరీక్షలు విజయవంతంగా పూర్తి చేయడంజరిగింది. ఈ అణు పరీక్షతో భారతదేశాన్ని అణ్వస్త్రరాజ్యాల సరసన చేర్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈయనకు భారతదేశ అత్యున్నత పురస్కారాలైన పద్మ భూషణ్ (1981), పద్మ విభూషణ్ (1990), భారతరత్న (1997)లు వరించాయి. అలాగే, దేశంలో ఉన్న విశ్వవిద్యాలయాల్లో కనీసం 30వరకు యూనివర్శిటీలు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. గత ఎన్డీయే ప్రభుత్వ హయాంలో వాజ్‌పేయి ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో అంటే 2002 జూలై 18వ తేదీన భారత రాష్ట్రపతిగా ఎన్నిక కాగా, జూలై 25న రాష్ట్రపతి భవన్‌లో అడుగుపెట్టారు. ఈయనకు నాటి ఎన్డీయే మిత్రపక్షాలతో పాటు ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ కూడా మద్దతు ఇవ్వడంతో 90 శాతానికి పైగా ఓట్ల మెజార్టీతో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. అబ్దుల్ కలాంపై వామపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా 87-ఏళ్ళ లక్ష్మీ సెహగల్ పోటీ చేశారు. అబ్దుల్ కలాం పూర్తిగా శాకాహారి. మధ్యపాన వ్యతిరేకి. బ్రహ్మచారి. ఖచ్చితమైన వ్యక్తిగత క్రమశిక్షణను పాటిస్తారు. "ప్రజలు.. తమ భార్యాపిల్లలకు తమ పిల్లల పిల్లలకూ ఆస్తులు సంపాదించి పెట్టడం కోసమే అవినీతిపరులౌతారు" అంటూ ఆయన బ్రహ్మచర్యాన్ని స్వీకరించారు. ఇస్లాం ప్రకారమైతే ప్రతి ముస్లిమూ పెళ్ళి చేసుకోవాలి. కానీ, కలాం ఖురాన్‌తో పాటు, భగవద్గీతను కూడా చదువుతారు. మతఘర్షణలను నిరసించే శాంతికాముకుడిగా పేరుగడించారు. ఈయన వింగ్స్ ఆఫ్ ఫైర్, సైంటిస్ట్ టు ప్రెసిడెంట్ వంటి అనేక పుస్తకాలను రచించారు. రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలాం జూలై 27, 2015 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యారు. షిల్లాంగ్‌లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలాం హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయారు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలాంను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలాం కన్నుమూశారు. అప్పటికి ఆయన వయస్సు 84 సంవత్సరాలు.

# దిగొస్తున్న బంగారం ధరలు

**హైదరాబాద్, జూలై 26:** మీరు బంగారం కొనాలనుకుంటున్నారా.? మరి ఇప్పుడు రేట్లు ఎలా ఉన్నాయో తెలుసా? ఈ ఏడాదిలో ఇప్పటివరకు పసిడి ధరలు భారీగా పెరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత.. పలు దేశాలపై భారీగా దిగుమతులు సుంకాలు విధించడం సహా ఇతర కఠిన నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. దీనికి తోడు రష్యా- ఉక్రెయిన్, ఇరాన్- ఇజ్రాయెల్ వంటి దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు కూడా అంతర్జాతీయంగా అనిశ్చితికి దారితీశాయి. దీంతో సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంపై ఇన్వెస్టర్లు దృష్టి సారించి కొనుగోళ్లు జరపగా బంగారం ధరలు ఊహించని రీతిలో పెరుగుకుంటూ వచ్చాయి. ఈ క్రమంలోనే ఆల్ టైమ్ గరిష్ట స్థాయిల్ని నమోదు చేశాయి.ఇక గరిష్టాల నుంచి మళ్లీ తగ్గుతూ పెరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆగస్ట్ 1 డెడ్‌లైన్ సమీపిస్తున్న తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని అమెరికా జపాన్‌తో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడం, యూరోపియన్ యూనియన్‌తోనూ డీల్‌కు దగ్గరి వరకు రావడం వంటి సానుకూల పరిస్థితుల నేపథ్యంలో బంగారం డిమాండ్ తగ్గి గత 2-3 రోజులుగా రేట్లు పతనం అవుతున్నాయి.ఇంటర్నేషనల్ మార్కెట్లో వరుసగా మూడో రోజు ధరలు దిగొచ్చాయి. 2 రోజుల కిందట స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు 3450 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఇప్పుడు అది 3330 డాలర్ల స్థాయికి దిగొచ్చింది. ఇదే సమయంలో సిల్వర్ రేటు కూడా 38 డాలర్లకు తగ్గింది. ఇదే సమయంలో డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ. 86.50 వద్ద కొనసాగుతోంది.దేశీయంగా కూడా పసిడి ధరలు వరుసగా పతనం అవుతూ వస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో ఈ ఒక్కరోజే 22 క్యారెట్స్ గోల్డ్ రేటు రూ. 450 పడిపోగా తులం ఇప్పుడు రూ. 92,100 స్థాయికి దిగొచ్చింది. దీనికి ముందటి రోజు కూడా భారీగా రూ. 1250 తగ్గింది. మరోవైపు 24 క్యారెట్లకు చెందిన స్వచ్ఛమైన బంగారం ధర రూ. 490 పడిపోవడంతో 10 గ్రాములకు ఇప్పుడు రూ.



1,00,480 కి దిగొచ్చింది. ఇది ముందటి రోజు రూ. 1360 పడిపోయింది. బంగారం రేట్లు తగ్గినా వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం కేజీ సిల్వర్ రేటు రూ. 1.28 లక్షల వద్ద ఉంది. కిందటి రోజు ఇది రూ. 1000 తగ్గుముఖం పట్టింది. గోల్డ్, సిల్వర్ ధరలు ప్రాంతాల్ని బట్టి మారుతుంటాయని చెప్పొచ్చు.

# శత్రుత్వం నుంచి స్నేహ హస్తం వరకు...

**న్యూఢిల్లీ, జూలై 26:**దేశంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వంలో నరేంద్రమోదీ కూడా వరుసగా మూడోసారి ప్రధాని అయ్యారు. పడింత్ జవహర్‌లాల్ నెహ్రూ రికార్డు సమం చేశారు. అయితే మోదీ ప్రధాని అయిననాటి నుంచి అనుసరిస్తున్న విదేశాంగ విధానంతో అనేక దేశాలు భారత్‌కు మిత్ర దేశాలయ్యాయి. నరేంద్రమోదీ విశ్వగురువుగా కీర్తి అందుకుంటున్నారు. అనేక దేశాలు తమ అత్యున్నత పురస్కారాలతో సత్కరించాయి. అయితే మన పక్కనే ఉన్న ద్వీప దేశం మాల్దీవులు మాత్రం చైనాను నమ్ముకుని మనతో శత్రుత్వం పెంచుకుంది. ఆ దేశ అధ్యక్షుడిగా మహ్మద్ మొయిజ్జు ఎన్నికయిన తర్వాత ఇండియా గోబ్యాక్ నినాదం అందుకున్నారు. దీంతో మోదీ కూడా మాల్దీవులకు షాక్ ఇచ్చారు.మహ్మద్ మెయిజ్జు మాల్దీవులు అధ్యక్షుడ అయ్యాక.. ఆయన భారత వ్యతిరేక విధానాలు అనుసరించడం మొదలు పెట్టారు. అతకుముందు భారత్, మాల్దీవులు మధ్య మంచి స్నేహం ఉండేది. అనేక మంది భారతీయులు ద్వీప దేశానికి హాలిడే ట్రిప్ వెళ్లేవారు. పూర్తిగా పర్యాటకంపై ఆధారపడిన మాల్దీవులకు భారత్ పర్యాటకులతోనే 50 శాతం ఆదాయం వచ్చేది. అయితే మొయిజ్జు మాత్రం తన మంత్రులతో మోదీని తిట్టించడమే కాకుండా ఇండియా గోబ్యాక్ నినాదం అందుకున్నారు. దీంతో మిత్రుత్వం కాస్త శత్రుత్వంగా మారింది. మోదీ మాల్దీవులను ఒక్క మాట కూడా అనకుండా మన లక్ష్యద్వీప్‌కు వెళ్లి.. అక్కడి బీచ్‌లో గడిపారు. ఈమేరకు ఫొటోలు, వీడియోలను ఎక్స్‌లో పోస్టు చేశారు. మన లక్ష్య ద్వీప్ చాలా అందంగా ఉందని క్యాప్షన్ ఇచ్చారు. దీంతో మాల్దీవులు వెళ్లే టూరిస్టులు తమ ట్రిప్‌లు క్యాన్సిల్ చేసుకున్నారు. దీంతో మాల్దీవులు ఆదాయం భారీగా పడిపోయింది.చైనాను నమ్ముకున్న మెయిజ్జు.. తీవ్రంగా మోసపోయాడు. డ్రాగన్ స్నేహం ఎప్పటికైనా ప్రమాదమే అని గుర్తించారు. దీంతో మళ్లీ భారత్‌తో స్నేహానికి అనేక ప్రయత్నాలు చేశారు. మాల్దీవులు అధికారులు ముంబైతోపాటు అనేక నగరాల్లో పర్యటించి టూరిస్టులకు స్వాగతం పలికారు, ఆఫర్లు ప్రకటించారు. ఇక మహ్మద్ మెయిజ్జు అయితే నేరుగా ప్రధాని మోదీని మాల్దీవులకు రావాలని ఆహ్వానించారు. ఇండియా గోబ్యాక్ అన్నవారే ఇప్పుడు వెల్కమ్ చెబుతున్నారు. మోదీ తక్కువ మాట్లాడతారు.. ఎక్కువ పనిచేస్తారు. ఆయన వ్యూహాలు ఎవరికీ అంతుచిక్కవు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత అనేక దేశాలతో ఆయన సత్సంబంధాలు పెంచుకుంటున్నారు. ఈమేరకు పలు దేశాల్లో పర్యటిస్తున్నారు. తాజాగా చైనాకు చెక్ పెట్టేందుకే మోదీ మాల్దీవుల పర్యటన ఉన్నట్లు తెలుస్తోంది.

## మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ గా

# కుడుదుల వెంకన్న...

**-హర్షం వ్యక్తం చేసి సంబరాలు జరిపిన కాంగ్రెస్ నాయకులు**

**-బిఆర్ అంబేద్కర్, మాజీ స్పీకర్ శ్రీపాదరావు విగ్రహాలకు నివాళులర్పించిన కుడుదుల వెంకన్న**

**-మంత్రి శ్రీధర్ బాబును కలిసేందుకు హైదరాబాద్ తరలి వెళ్లిన ఏఎంసి పాలకవర్గం**

**మంథని:**మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుడుదుల వెంకన్నను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు శుక్రవారం జారీ చేసింది. మంథని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కుడుదుల వెంకన్న మాజీ ఎంపీటీసీగా, మంత్రి శ్రీధర్ బాబుకు నమ్మిన బంటుగా ఉంటూ గత ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబు విజయంలో కుడుదల వెంకన్న కీలక పాత్ర పోషించారు. కుడుదుల వెంకన్న నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేసి సంబరాలు చేపట్టారు అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ముసుకుల ప్రశాంత్ రెడ్డి, డైరెక్టర్లుగా మంథని సదానందం, కన్నబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, గడ్డం పోచయ్య, అజ్మీర చందు నాయక్, పన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నర్సింగరావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్ లింగం లు నియామకమైనట్లు ఉత్తర్వులు జారీ చేశారు.కుడుదుల వెంకన్న నియామకం పట్ల కాంగ్రెస్ శ్రేణులు హర్షవర్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం మంథని పట్టణంలోని మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ శ్రీపాదరావు విగ్రహానికి,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, వైస్ చైర్మన్, పాలకవర్గం డైరెక్టర్లు పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు టిపిసిసి. ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు లను మర్యాదపూర్వకంగా కలవడానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, వైస్ చైర్మన్, పాలకవర్గం డైరెక్టర్లు, ఇతర కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ కి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్,



పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ల నారాయణ, మండల యాదవ సంఘం అధ్యక్షులు పర్షవేన మోహన్ యాదవ్, బిసి సెల్ నాయకులు గోటీకార్ కిషన్ జీ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ మహేందర్, మొండే రాజయ్య, ఐసన్ తదితరులు పాల్గొన్నారు.

వార్తాతరంగాలు

ఆదివారం 27 జూలై 2025

# వినయవిధేయ రేవంత్..

**హైదరాబాద్, జూలై 26:**బాస్ ఈస్ ఆల్వేస్ కరెక్ట్" అనే విధానం ఎవరు అవలంభిస్తారో వారికి ఏ రంగంలోనూ ఎదురుండదు అనేది నిత్య సత్యం. ముఖ్యంగా ఎదిగే నాయకులకు ఉండాల్సిన ప్రధాన లక్షణం అధినేతకు విధేయులుగా ఉండడం. అప్పుడే ఆ రంగంలో మనుగడ సాధ్యమవుతుంది. అయితే అధినేత పట్ల విధేయత చాటుకునేందుకు సమయం సందర్భం ఉండాలి. ఆ సమయం వచ్చినప్పుడు ఏ స్థాయిలో మీ విధేయత చాటుతారో ఆ స్థాయిలో మీకు అంతర్గతంగా, బహిరంగంగా మద్దతు ఉంటుందనే రహస్యం తెలిసిన నాయకుడు రేవంత్ రెడ్డి. అధినేతకు విధేయత గా ఉండడం రేవంత్ రెడ్డికి అనుభవపూర్వకంగా వచ్చిన ఉన్నతమైన లక్షణం.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, ఊహాగానాలకు ఒకే స్టెప్పుతో చెక్ పెట్టేశాడు. అధిష్టానం రేవంత్ విషయంలో అసంతృప్తితో ఉన్నారు, ముఖ్యమంత్రిని మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఆయన డిల్లీ వెళితే వారి అధినాయకత్వం అపాయింట్మెంట్ ఇవ్వడం లేదు అని మీడియాలో వ్యతిరేక పార్టీ నాయకుల వ్యాఖ్యలను తిప్పికొట్టారు.ఆన్నిటికీ ఏకైక



పరిష్కారం హైకమాండ్. వారితో ఏవిధంగా వ్యవహరించాలో ముఖ్యమంత్రికి తెలిసినంతగా రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కూడా తెలియదని డిల్లీలో జరిగిన కుల గణన పై ఢిల్లీలో కాంగ్రెస్ నిర్వహించిన సమావేశంలో ఆయన వ్యవహరించిన తీరును చూస్తే అర్థమవుతుంది. ముఖ్యమంత్రిగా హుందాను ఒకవైపు ప్రదర్శిస్తూనే, మరోవైపు అధినాయకత్వంపై తనకున్న అభిమానాన్ని ఎలాంటి భేషజాలు లేకుండా వేదికపైన ప్రదర్శించడం కనిపించింది. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తనను మెచ్చుకుంటూ రాసిన లేఖను చూపిస్తూ ఆ లేఖ తనకు ఒక నోబెల్ బహుమతిగా, ఒక ఆస్కార్ అవార్డుగా భావిస్తున్నట్లు ప్రకటించారు. ఆ మాటలకు వేదిక కింద ఉన్న రాహుల్, ప్రియాంకలను ఇప్రెస్ చేశాయనడంలో సందేహం లేదు. వారు ఆయన మాటలకు స్పందిస్తూ చిరునవ్వులు చిందిస్తూ, కారచాలనం చేసి మరీ అభినందించడం చూశాం.నాయకుడిగా ఎదగాలంటే చేయాలంటే, అధినాయకుడి ఎపుడూ కార్యకర్తగా మెలగాలి. లేకుంటే రాజకీయ భవిష్యత్తు అగమ్య గోచరమౌతుందని అందరు తీసుకోవాల్సిన సత్యం. అలాగే అధినాయకత్వానికి తాను అత్యంత సన్నిహితుడనని, ఎన్ని పిల్లిమొగ్గలు వేసినా, నష్టపోయేది మీరేనని కూడా ఎగిరెగిరి పడుతున్న సీనియర్ నాయకులకు ఈ విధంగా ఒక సందేశం ఇచ్చినట్లు కనిపిస్తోంది. ఏది ఏమైనా రేవంత్ రెడ్డిని ఇబ్బంది పెట్టేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా హైకమాండ్ ఆశీస్సులు ఉన్నంతవరకు ఏది జరగదు అనే విషయం తేటతెల్లమైంది.

## గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు
# ప్రమాణస్వీకారం



**పనాజీ:** మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతి రాజు ఇవాళ గోవా గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. పీఎస్ శ్రీధరన్ పిళ్లై స్థానంలో ఆయన ఆ బాధ్యతలను స్వీకరించారు. రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాధే .. ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్‌తో పాటు ఇతర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ ఉదయం 11.30 నిమిషాలకు ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది.

# కేటీఆర్ వర్సెస్ సీఎం రమేష్


**హైదరాబాద్, జూలై 26:**విలీనానికి బీజేపీ ఒప్పుకోలేదని కేటీఆర్ అసహనంతో ఉన్నారని సీఎం రమేష్ ఆరోపించారు. సీఎం రమేష్ కుటుంబానికి చెందిన సంస్థకు ఫ్యూచర్ సిటీలో ఓ రోడ్ కాంట్రాక్ట్ లభించింది. దీనిపై కేటీఆర్ ఆరోపణలు చేశారు. కంచ గచ్చిబౌలి భూముల తాకట్టుకు సీఎం రమేష్ సహకరించారని.. అందుకే ఫ్యూచర్ సిటీలో ఆయనకు రోడ్ కాంట్రాక్ట్ వచ్చిందని ఆరోపించారు. ఆంధ్రా కాంట్రాక్టర్లు రేవంత్ దోచి పెడుతున్నారని విమర్శించారు. ఈ ఆరోపణలపై సీఎం రమేష్ అనకాపల్లిలో స్పందించారు. బీజేపీతో విలీనానికి సహకరించాలని తన ఇంటికి వచ్చి కేటీఆర్ కోరారన్నారు. విలీనంపై మాట్లాడాలని నా ఇంటికి వచ్చి రిక్వెస్ట్ చేశారా లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. మా ఇంటి సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది..కావాలంటే ఆ సీసీ టీవీ ఫుటేజీ ఇస్తామన్నారు. ఢిల్లీలోని తన ఇంటికి వచ్చి కవితతో సహా ఎవరిపైనా విచారణ వద్దని.. అన్నీ ఆపేస్తే.. తమ పార్టీని బీజేపీలో విలీనం చేస్తామని .. సహకరించాలని కోరిన మాట నిజం అవునో కాదని చెప్పాలన్నారు. విలీనానికి బీజేపీ ఒప్పుకోలేదని కూడా చెప్పానన్నారు. కమ్మవాళ్లను నమ్మేది లేదని కూడా కేటీఆర్ అన్నారన్నారు. తన ఇంటికి రాలేదని.. విలీనంపై చర్చించలేదని కేటీఆర్ ఇష్టదైవం మీద ప్రమాణం చేయగలవా అని సవాల్ చేశారు. ఫ్యూచర్ సిటీలో తనకు ఏ కాంట్రాక్ట్ లేదన్నారు. నిబంధనల ప్రకారం రుత్విక్ కంపెనీకి ప్రాజెక్టు వచ్చిందన్నారు. సీఎంగా ఉన్నంత మాత్రాన కాంట్రాక్టులు ఎవరికి కావాలనుకుంటే వారికి ఇవ్వగలరా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లు అలాగే చేశారా అని నిలదీశారు. పదేళ్ల కాలంలో ఎవరెవరికి ఎన్నెన్ని కాంట్రాక్టులు ఇచ్చారో లెక్కలు తీద్దామని సవాల్ చేశారు. ఆంధ్రా కాంట్రాక్టర్లు అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని.. బ్రీర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు ఎవరు చేశారో లెక్కలు తీయాలన్నారు. మీరు అనుకున్నది జరగలేదని తనపై బురద చల్లడం ఏమిటని సీఎం రమేష్ ప్రశ్నించారు. కేటీఆర్ చేసినవన్నీ సీరియల్‌గా చెబుతామని.. ఆయన ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. కేటీఆర్ పదేళ్లు ఏం చేశారో అ్నాతెలుసున్నారు. కేటీఆర్ అమెరికా, మాల్దీవులు ఎలా వెళ్లారో తెలుసని.. అన్నీ సీబీఐ, ఈడీకి ఇస్తానన్నారు. టీడీపీలో ఉన్నప్పటి నుండి రేవంత్ రెడ్డితో స్నేహం ఉందన్నారు. రాజకీయంగా ఎదిగిన తర్వాత కేసీఆర్, కేటీఆర్ అందర్నీ మర్చిపోయారన్నారు. తాము అలా కాదని.. రాజకీయం వేరు.. స్నేహంవేరని స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టడంలో ఓ బీజేపీ ఎంపీ పాత్ర ఉందని గతంలో కేటీఆర్ ఆరోపించారు. అప్పట్లో ఆ పేరు ఆయన బయట పెట్టలేదు. కానీ ఇప్పుడు రుత్విక్ ప్రాజెక్ట్స్ సంస్థకు ఫ్యూచర్ సిటీలో ఓ కాంట్రాక్ట్ దక్కడంతో.. రేవంత్ రెడ్డి ఆయనకు ఇచ్చిన ప్రతిఫలం అని కేటీఆర్ ఆరోపణలు చేశారు. కంచ గచ్చిబౌలి భూములను తాకట్టు పెట్టడంలో రేవంత్ కు సీఎం రమేష్ సహకరించారని కేటీఆర్ చెప్పారు.

**అంతకుముందు**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ భూముల వివాదంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంలో ఏపీకి చెందిన బీజేపీ ఎంపీ సీఎం రమేష్ కీలక పాత్ర పోషించారని ఆరోపించారు. బదులుగా ఫోర్త్ సిటీలో కాంట్రాక్ట్‌లు దక్కాయని దుయ్యబట్టారు. చాలా కాలంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న కంచెగచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఓ బీజేపీ ఎంపీ కీలక పాత్ర పోషించారని కేటీఆర్ ఆరోపిస్తూ వచ్చారు. సమయం వచ్చినప్పుడు ఆ ఎంపీ పేరు చెబుతానంటూ తెలిపారు. శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భూముల అమ్మకం, తాకట్టు విషయంలో సీఎం రమేష్ సహకరించారని అన్నారు. కమీషన్లు ఇప్పించి రేవంత్ రెడ్డికి సహాయం చేశారని విమర్శించారు. కంచెగచ్చిబౌలి భూముల వ్యవహారంలో తనకు సహాయం చేసిన సీఎం రమేష్‌కు ఫోర్త్ సిటీ కాంట్రాక్ట్‌లు దక్కాయని కేటీఆర్ ఆరోపించారు. ఫోర్త్ సిటీలో 1600 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్‌ను సీఎం రమేష్ కంపెనీకి కట్టబెట్టారని తెలిపారు. బీజేపీ ఎంపీకి ఇంత భారీగా లబ్ధి చేస్తుంటే కాంగ్రెస్ అధినాయకత్వం, అగ్రనేత రాహుల్ గాంధీ ఏం చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని చెప్పడానికి ఇది ఉదాహరణ మాత్రమే అన్నారు.

## ఉగ్రవాదానికి సపోర్టు ఇస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చాం

### ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**న్యూ డిల్లీ జూలై 26:**ఉగ్రవాదానికి సపోర్టు ఇస్తున్న పాకిస్థాన్‌కు ఆపరేషన్ సింధూర్‌తో స్పష్టమైన సందేశం ఇచ్చామని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కార్గిల్ యుద్ధ సంస్మరణం సందర్భంగా ద్రాస్‌లో జరిగిన విజయ్ దివస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్థాన్‌కు సందేశం ఇచ్చామని, అలాగే పెహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిచర్య అని ఆయన పేర్కొన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి భారత్‌కు తీవ్ర గాయాన్ని ఏర్పర్చిందని, అయితే ఈసారి ఇండియా బాధపడడమే కాదు, ఆ చర్యకు ప్రతీకార చర్యను కూడా చూపించిందన్నారు. ఉగ్రవాదాన్ని సహించేది లేదన్న సందేశాన్ని ఇచ్చామన్నారు.కార్గిల్ యుద్ధ వీరులను స్మరించేందుకు మూడు ప్రాజెక్టులను ఆర్మీ చీఫ్ ప్రారంభించారు. అమరులకు నివాళి అర్పించేందుకు ఈ-శ్రద్ధాంజలి పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. 1999 నాటి కార్గిల్ యుద్ధ గాధలు వినేందుకు క్యూఆర్ కోడ్ ఆడియో గేట్‌వేను కూడా ఆయన ప్రారంభించారు. ప్రతి ఏడాది జూలై 26వ తేదీన కార్గిల్ విజయ్ దివస్‌ను సెలబ్రేట్ చేస్తున్న విషయం తెలిసిందే. కార్గిల్ యుద్ధ వీరుల స్మారకాన్ని విజిట్ చేయకుండానే ప్రజల తమ హీరోలకు ఈ-శ్రద్ధాంజలి ప్రకటించవచ్చు. ప్రజల్లో ఆ నాటి యుద్ధ పరిస్థితులపై చైతన్యం తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ-శ్రద్ధాంజలి ప్రారంభించారు.ఇండస్ వ్యూవ్ పాయింట్ అనే ప్రాజెక్టును కూడా లాంచ్ చేశారు. దీని వల్ల విజిటర్స్ ఎల్వోసీ వద్దకు వెళ్లవచ్చు. బటాలిక్ సెక్టార్‌లోని ఎల్వోసీ ప్రాంతాన్ని ఇండస్ వ్యూవ్‌పాయింట్‌తో చూడవచ్చు. కార్గిల్ యుద్ధ సమయంలో బటాలిక్ ప్రాంతం కీలకంగా నిలిచింది. ఇది సుమారు పది వేల అడుగుల ఎత్తులో ఉంది. కార్గిల్, లేహ్, బల్టిస్తాన్ వ్యూహాత్మక లొకేషన్‌లో ఉంది.

# తెలంగాణకు భారీగా పెట్టుబడులు..

**హైదరాబాద్, జూలై 26:** తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ముఖ్య లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. ఈ కలను నిజం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి, పట్టుదలతో సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్ హిటెక్స్ సెంటర్‌లో ప్రారంభమైన ఇన్వెస్టోపియా గ్లోబల్ సమిట్‌లో రాష్ట్ర ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధి దిశగా జరుగుతున్న పరిణామాలను వివరించారు. యూఏఈ పారిశ్రామికవేత్తలు తెలంగాణతో భాగస్వామ్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, "తెలంగాణ భౌగోళికంగా చిన్నదైనా, లక్ష్యాలు మాత్రం గొప్పవే. తక్కువ కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా అభివృద్ధి సాధించింది. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ ఇప్పుడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర వృద్ధి 8.2%గా నమోదైంది. ఇది దేశ సగటు వృద్ధి రేటు 7.6% కంటే ఎక్కువ. రాష్ట్రం జాతీయలో 5% కంటే ఎక్కువ వాటా అందిస్తోంది. ఈ గణాంకాలు తెలంగాణ వేగవంతమైన అభివృద్ధి దిశగా వెళ్తోందని స్పష్టంగా చూపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పరిశ్రమల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రై పోర్టులు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, ఇండస్ట్రియల్ కారిడార్లు, జోన్లు, నెట్-జీరో పార్కులు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, ప్రాంతీయ రింగ్ రోడ్



మరియు మెట్రో రైలు ఫేజ్-2 ప్రాజెక్టులు పరిశ్రమలకు మరింత ఊపు ఇస్తున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ ప్రాజెక్టులు అమలు అయితే తెలంగాణ పెట్టుబడిదారులకు ప్రధాన కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణను భవిష్యత్తులో గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడానికి 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ కీలకం కానుంది. ఫిన్‌టెక్, క్లైమేట్ టెక్, స్మార్ట్ మొబిలిటీ ఇన్నోవేషన్స్ కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి జరుగుతోంది. %రా×% ల్యాబ్స్, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, డేటా సెంటర్లు, ఏరోస్పేస్ క్లస్టర్లు.. ఇవన్నీ రాష్ట్రాన్ని టెక్నాలజీ కేంద్రంగా నిలుపుతున్నాయి. గత 18 నెలల్లోనే తెలంగాణలో రూ. 3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రావడం రాష్ట్ర పరిశ్రమల శక్తిని సూచిస్తోంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సర్వీసులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలు ఈ వృద్ధిలో కీలకపాత్ర పోషించాయి. లూలూ గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి ప్రముఖ యూఏఈ కంపెనీలు ఇప్పటికే రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం రేవంత్ రెడ్డి విజన్‌ను మరింత బలపరుస్తోంది. ఈ ఇన్వెస్టోపియా సమ్మిట్ అనేది పాత స్నేహితుల పునర్మిళకలాంటిది. యూఏఈలా తెలంగాణ కూడా సమయాన్ని, నమ్మకాన్ని, మార్పును విలువైనవిగా భావిస్తుందని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సమ్మిట్‌లో యూఏఈ ఎకానమీ టూరిజం మంత్రి అబ్దుల్లా బిన్ తూక్ అల్ మార్రీ, తెలంగాణ ఇండస్ట్రీస్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, శశాంక్, యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్మెంట్ అండర్ సెక్రటరీ మొహమ్మద్ అల్ వాహైబి, యూఏఈ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలీద్ హారెబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా %జజూ% జీన్ ఫారెస్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో తెలంగాణ అభివృద్ధి కొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. ప్రతి పౌరుడు గర్వపడే విధంగా రాష్ట్రం ఎదుగుతూ ఉండటం ఆనందకర విషయం. రాబోయే సంవత్సరాల్లో పెట్టుబడులు, ఎగుమతులు, సాంకేతికత, మౌలిక సదుపాయాల కలయికతో తెలంగాణను ఒక బ్రాండ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రభుత్వానికి ఉందని మంత్రి స్పష్టంగా చెబుతున్నారు

# నేను.. పొన్నం కలిసి పనిచేస్తాం

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్



**హుస్నాబాద్:**కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో తాను రాజకీయాలు చేయబోనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి పనిచేస్తూ హుస్నాబాద్ సహా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఇద్దరం కలిసి హుస్నాబాద్ నియోజకవర్గంలో త్వరలోనే నవోదయ స్కూల్ ను ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంతోపాటు ఈ ప్రాంతంలో సైనిక్ స్కూల్ ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. మంత్రి పొన్నం ప్లాస్టిక్ ను నిర్మూలించడంలో భాగంగా హుస్నాబాద్ లో స్టీల్ బ్యాంక్, ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధి సమాజానికి తనవంతుగా ఏదో ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని కోరారు. మోదీ స్ఫూర్తితో తాను మోదీ గిఫ్ట్, పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందిరికీ ఉచితంగా సైకిళ్లను అందిస్తుండటం సంతోషంగా ఉందన్నరు. అతి త్వరలోనే నర్సరీ నుండి 6వ తరగతి చదివే విద్యార్థులందరికీ బ్యాగు, స్టీల్ వాటర్ బాటిల్, నోట్ బుక్స్, పెన్ను, పెన్సిల్ తో కలిపి మోదీ కిట్స్, ఇవ్వబోతున్నా. ప్రతి ఏరియాలో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తా. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు గల్లా ఎగరేసుకునేలా చేస్తా. అందుకోసం స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తా. ఎవరు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే టెన్త్ విద్యార్థులకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి. సైకిల్ ను బహుమతిగా పొందండి, అని ఆఫర్ ఇచ్చారు. ఇకపై తాను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికీ ఉచితంగా సైకిళ్లను అందజేస్తానని ప్రకటించారు. కష్టపడి చదివితే ఉన్నత స్థాయికి ఎదుగుతారనే దానికి సిద్దిపేట జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పోలీస్ కమిషనర్ లే నిదర్శనమన్నారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మోదీ గిఫ్ట్, పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే వందలాది మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జిల్లా కలెక్టర్ హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, స్థానిక ఆర్డీవో, డీఈవో తదితరులు పాల్గొన్నారు.

# నీళ్ల కోసం మరో తెలంగాణ ఉద్యమం చేస్తాం..

### బనకచర్ల ప్రాజెక్టుపై చంద్రబాబు, రేవంత్ రెడ్డి కి హరీశ్‌రావు వార్నింగ్

**హైదరాబాద్ జూలై 26:**గోదావరిలో తెలంగాణకు 967 టీఎంసీలు, ఏపీకి 513 టీఎంసీలు కేటాయించారని హరీశ్‌రావు తెలిపారు. తెలంగాణ చర్చ సందర్భంగా ఇవి కూడా చర్చకు వచ్చాయని అన్నారు. కానీ తెలంగాణకు రావాల్సిన 967 టీఎంసీలను కూడా ఏపీ వ్యతిరేకిస్తుందని మండిపడ్డారు. తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ రాసిన లేఖలను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ ఉప్పల్ సమీపంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్‌లో శనివారం నాడు నిర్వహించిన బీఆర్ఎస్వీ రాష్ట్ర స్థాయి సదస్సుకు హరీశ్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బనకచర్ల



ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

# ఢిల్లీలో మెరుగుపడిన వాయు నాణ్యత



**న్యూఢిల్లీ జూలై 26:** వాతావరణంలో మార్పులు.. ఢిల్లీకి ఊరటను తీసుకొచ్చాయి. చాన్నాళ్ల తర్వాత ఢిల్లీలో వాయు నాణ్యత మెరుగుపడింది. ఈ ఏడాది జూలైలో దేశ రాజధానిలో ఎయిర్ క్వాలిటీ ఇంప్రూవ్ అయ్యింది. వాయు నాణ్యత సంతృప్తికర కేటగిరీలో నమోదు అయ్యింది. ఢిల్లీలో ఈ కేటగిరీలో ఎయిర్ క్వాలిటీ చూపించడం చాలా అరుదైన విషయం. జూలై 23వ తేదీన సిటీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) కేవలం 67గా నమోదు అయ్యింది. కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు ప్రకారం 67 ఏక్యూఐ అనేది సంతృప్తికరమైంది.సాధారణంగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఎక్కువ. ఫ్యాక్టరీలు, వాహనాలు, పంట కాలుష్యంతో ఢిల్లీ ఎప్పుడూ సతమతం అవుతుంది. ప్రస్తుతం అక్కడ అనుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇటీవల ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పాటు గాలి కదలికల్లోనూ మార్పు వచ్చింది. దీని వల్ల ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో స్వచ్ఛమైన గాలులు వీస్తున్నాయి.అయితే జూలై 25వ తేదీన మళ్లీ ఎయిర్ క్వాలిటీ మాడరేట్ స్థాయిలో చూపించింది. కానీ రెండుమూడు రోజుల పాటు ఆకాశంలో కాలుష్యం తగ్గడం శుభపరిణామంగా భావిస్తున్నారు. క్లీన్ ఎయిర్‌ను పాజిటివ్ సంకేతంగా చూస్తున్నారు. పర్యావరణ, రెగ్యులేటరీ పరిణామాలు.. అర్బన్ ఎయిర్ క్వాలిటీని పెంచినట్లు అధికారులు చెబుతున్నారు.సీపీసీబీ డేటా ప్రకారం ఢిల్లీలో జూలై 23వ తేదీన ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 67గా ఉంది. జూలైలో ఇదే క్లీనెస్ట్ డేగా రికార్డు అయ్యింది. 51 నుంచి 100 మధ్యలో ఏక్యూఐ లెవల్స్ ఉంటే దీన్ని సంతృప్తికరంగా పేర్కొంటున్నారు. దీని వల్ల వాయు సంబంధిత రుగ్మతలు ఉండవని, సాధారణ ప్రజల ఆరోగ్య పరిస్థితి బాగుంటుందని భావిస్తారు.జూలై 22వ తేదీన ఢిల్లీలో వాయు నాణ్యత 103గా ఉంది. ఇది మోడరేట్ క్యాటగిరీలోకి వస్తుంది. జూలై 24వ తేదీన ఏక్యూఐ .. సంతృప్తికరంగా ఉంది. ఆ రోజు మొత్తం సాటిస్‌ఫాక్టరీ రేంజ్‌లో ఉంది. ఉదయం 9 నుంచి రాత్రి ఏడు వరకు %రా% ఏక్యూఐ 76 నుంచి 92 మధ్య ఉంది. ఇక జూలై 25వ తేదీన ఏక్యూఏ.. 128 నుంచి 136 మధ్య రికార్డు అయింది. దీన్ని మాడరేట్ కేటగిరీగా భావిస్తారు.

# ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు

**పాడి కౌశిక్ రెడ్డి నివాసం వద్ద ఉద్రిక్తత...**

**బీఆర్ఎస్ శ్రేణుల మోహరింపు....**



**హైదరాబాద్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు రాష్ట్రంలో రాజకీయ వేడిని రాజేశాయి. ఈ వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఎన్ఎస్యూఐ కార్యకర్తలు పాడి కౌశిక్ రెడ్డిపై దాడి చేసే అవకాశం ఉందనే సమాచారంతో కొండాపూర్లోని ఆయన నివాసం వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది.పరిస్థితిని పసిగట్టిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి చేరుకుంటున్నారు. తమ పార్టీ ఎమ్మెల్యేకు మద్దతుగా, కాంగ్రెస్ శ్రేణుల దాడిని అడ్డుకునేందుకు వారు మోహరించారు. కౌశిక్ రెడ్డి నివాసం పరిసరాల్లో పోలీసులు అదనపు బలగాలను మోహరించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# భూభారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి




**సిద్దిపేట:**జిల్లాలో భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా ఆయా గ్రామాల్లో స్వీకరించిన అప్లికేషన్ లను యుద్ధ ప్రాతిపాదికన డిస్పోజల్ చేయాలని రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆర్డీవోలు, తాసిల్దారులు భూభారతి స్పెషల్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం కొరకు శాశ్వత పరిష్కారం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టం తీసుకొచ్చిందని తెలిపారు. భూ హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా జిల్లాలో విజయవంతంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుంచి భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు సదానందం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ చౌరస్తాపై ఘోర రోడ్డు ప్రమాదం

**ట్యాంకర్ ఢీకొని తండ్రి, కూతుళ్ళ దుర్మరణం**

**ట్యాంకర్ ఢీకొని బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు మృతి**



**రంగారెడ్డి:** షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో శనివారం ఉదయమే ఘోర రోడ్డు ప్రమాదం జరిగి తండ్రి కూతుళ్లు ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. షాద్ నగర్ చౌరస్తాలో ఓ ట్యాంకర్ లారీ నిర్లక్ష్యంగా బైక్ ను ఢీకొట్టడంతో పట్టణానికి చెందిన మచ్చేందర్ అతని కూతురు మైత్రి దుర్మరణం పాలయ్యారు. లారీ డ్రైవర్ ప్రస్తుతం షాద్ నగర్ పోలీసుల అదుపులో ఉన్నారు. ఈ విషయమై పట్టణ సీఐ విజయ్ కుమార్ ను వివరణ కోరగా తండ్రి కూతుర్లు ఇద్దరు చనిపోయారని సిఐ తెలిపారు. డ్రైవర్ పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలిపారు. అదేవిధంగా మచ్చేందర్ తన కూతురు మైత్రిని శంషాబాద్ వర్ధమాన్ కాలేజీకి పంపించేందుకు బస్ స్టేషన్ వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని సిఐ తెలిపారు. శవాలను ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు..

# సైదాపురం మండలంలో యుద్ధ వాతావరణం

**ఆత్మకూరు:**సైదాపురం మండలంలో ఎస్సీ ఎస్టీ రైతులు కు పోలీసులు,రెవిన్యూ అధికారులకు మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. రెక్కల కష్టంతో అడవిలాంటి భూమిని చదును చేసుకుని 20 ఏళ్లు కష్టపడి నిమ్మచెట్లు నాటుకున్నారు. కరెంటు మోటారు లేకుంటే బిందెల తో నీరు పోసి పెంచుకున్న నిమ్మచెట్లు కాపుకు వచ్చాయి. పంట చేతికి వచ్చి తమ కష్టాలు తీరుతాయి అనుకున్న గిరిజనుల కు అధికారులు అడ్డంపడ్డారు. పెద్ద ఎత్తున పోలీసు బలగాలతో సరిహద్దుల్లో శత్రువులతో యుద్ధాలు చేసే విధంగా బెటాలియన్, స్పెషల్ పార్టీ,లా అండ్ ఆర్డర్ పోలీసులతో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ లోని పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున గిరిజనులు పెంచుకున్న నిమ్మ చెట్లను తొలగించేందుకు వచ్చారు. దాంతో అక్కడ యుద్ధ వాతావరణం తలపించింది.

## నూతన ఏఎంసీ ఛైర్మన్, పాలకవర్గాన్ని ఘనంగా సన్మానించిన హమాలీ సంఘం సభ్యులు



**మంథని:** మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన కుడుదల వెంకన్న ను, వైస్ చైర్మన్ ముసుకుల ప్రశాంత్ రెడ్డిని, నూతన డైరెక్టర్లుగా ఎన్నికైన మంథని సదానందం, కన్నబోయిన ఓదెలు, ఎండి అంకుస్, రేగళ్ల రామ్మోహన్ రావు, ఉదరి శంకర్, గడ్డం పోచయ్య, అజ్మీర చందు నాయక్, పన్నాల ఓదెలు, దూలం సులోచన, లింగంపల్లి నర్సింగరావు, రావికంటి వెంకటేష్, ఎల్లంకి శంకర్ లింగం లను శనివారం మంథని హమాలీ సంఘం భవనంలో హమాలీ సంఘం అధ్యక్షులు ఐలి సంతోష్ ఆధ్వర్యంలో హమాలి సంఘ సభ్యులు అందరూ కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ఆర్టిఏ నెంబర్ మంథని సురేష్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్, ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఆర్ల నారాయణ, మండల యాదవ సంఘం అధ్యక్షులు పర్శవేన మోహన్, బి.సి సెల్ నాయకులు గోటికార్ కిషన్ జీ, ఆకుల కిరణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొండ మహేందర్, మొండే రాజయ్య, ఐసన్ లతో పాటు హమాలి సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్ రిపేర్ సాధ్యమేనా..?

**స్టూడెంట్స్ వింగ్ వర్సెస్ జాగృతి**




**హైదరాబాద్, జూలై 26**:కారు పార్టీని తిరిగి రేసులోకి తీసుకురావాల్సిన పార్టీ ముఖ్యనేతలు, అందులోనూ కల్వకుంట్ల వారసులు వ్యవహరిస్తున్న తీరు బీఆర్ఎస్ వర్గాకు అసలు మింగుడుపడటం లేదంట తాజాగా కవిత జాగృతి వర్సెస్ పార్టీ అనుభంద సంస్థ బీఆర్ఎస్వీ పోటాపోటీగా ఒకే రోజు శిక్షణా తరగతులు, వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడం పార్టీలో తీవ్ర గందరగోళంగా తయారైందంట. జాగృతి వర్సెస్ బీఆర్ఎస్ గా మారిన ఆధిపత్యపోరు. బీఆర్ఎస్లో ఆధిపత్యపోరు జాగృతి వర్సెస్ బీఆర్ఎస్వీగా మారిందా అనే చర్చ స్టార్ట్ అయిందట. రెండు విభాగాలు వేర్వేరు అంశాలపై పోటాపోటీ శిక్షణా తరగతులకు సిద్ధమవ్వడం పార్టీ శ్రేణులను కన్ఫ్యూజన్లోని నెడుతోందంట. . ఒకే రోజు జాగృతి ఒకవైపు.. బీఆర్ఎస్వీ మరోవైపు కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. పార్టీలో ఆధిపత్యపోరు అన్నాచెల్లెళ్ల సవాల్ అన్నట్లుగా మారిందనే చర్చ నేతల్లో నడుస్తోందట. జాగృతి సంస్థను కవిత స్థాపించగా, బీఆర్ఎస్ పార్టీకి అనుబంధ సంస్థగా బీఆర్ఎస్వీ ఉంది%ఔ%పార్టీకి కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్గా ఉన్నారు. ఇద్దరు ఒకే పార్టీలో ఉన్నా%ఔ%ఒకే రోజు వేర్వేరు కార్యక్రమాలు నిర్వహించడంతో పార్టీ కేడర్ లో మాత్రం గందరగోళానికి తెరదీసిందట. విద్యార్థి విభాగం నేతలతో కేటీఆర్ కార్యాచరణ. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, కవిత ఇద్దరు కీలకనేతలు. ఇద్దరూ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు వారసులే%ఔ% అయినప్పటికీ పార్టీ ఎమ్మెల్సీగా కవిత ఉన్నప్పటికీ సొంత జాగృతి సంస్థ బలోపేతంపైనే ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ జాగృతి ఆధ్వర్యంలోనే కార్యక్రమాలు చేపడుతూ యాక్టివ్ అవుతున్నారు. కేటీఆర్ పార్టీ బలోపేతంపై దృష్టిసారించి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారు. పార్టీ విద్యార్థి విభాగం నేతలను పరిస్థితులకు అనుగుణంగా కార్యక్రమాలు చేయాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న లీడర్ కార్యక్రమం. అయితే ఒకేరోజు ఇటు జాగృతి శిక్షణ తరగతులు, అటు బీఆర్ఎస్వీ రాష్ట్ర సదస్సు నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. వేదికలు వేర్వేరు ప్రాంతాలు అయినప్పటికీ ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు కల్వకుంట్ల వారసులు ప్రకటించారు. జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించే లీడర్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ కవిత రెండు సెషన్లుగా నిర్వహించాలని నిర్ణయించారు. మరోవైపు బీఆర్ఎస్వీ సదస్సుకు హరీష్ రావు, కేటీఆర్ తో పాటు ముఖ్య నేతలు హాజరై రెండు సెషన్లలో పాల్గొని మార్గనిర్దేశం చేయనున్నారు. ఇది ఇప్పుడు గులాబీ పార్టీలోనే చర్చకు దారితీస్తుందట. యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా కవిత యాక్షన్ ప్లాన్. ఎందుకు ఒకేసారి అన్నచెల్లెలు ఒకే సారిప్రోగ్రాంలను ఫిక్స్ చేశారు? అసలు కారణం ఏంటి? ఒకరు ఒక తేదీలో.. మరొకరు ఇంకో తేదీలో శిక్షణ తరగతులు నిర్వహించవచ్చుకదా? అన్న చర్చ ఇప్పుడు హాట్ హాట్గా మారింది. ఆ క్రమంలో అసలు పార్టీలో ఏం జరుగుతుందనేది తెలియక కేడర్ లో అయోమయం నెలకొందట. కవిత యువత, విద్యార్థులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికలతో జాగృతిని యాక్టివేట్ చేయాలని చూస్తున్నారు. యువత, మహిళలు, బహుజనులు రాజకీయాల్లో రావాలని ప్రతీ సందర్భంలోనూ పిలుపునిస్తున్నారు. అందులో భాగంగానే జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాజకీయశిక్షణ తరగతులకు శ్రీకారం చుట్టారు. తొలుత రాష్ట్రస్థాయిలో 'లీడర్' పేరుతో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు.అయితే ఆ కార్యక్రమాన్ని ఆమె గత నెల 15వ తేదీన ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల నుంచి జాగృతి ప్రతినిధులు రావాలని పిలుపు నిచ్చారు. ఫాంహౌస్కే పరిమితమవుతున్న మాజీ సీఎం కేసీఆర్. బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్ ఫాంహౌస్కే పరిమితమవుతున్నారు. దాంతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ పార్టీని నడిపిస్తున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టే విధంగా కార్యక్రమాలను రూపొందిస్తూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నారు. ఇక బీఆర్ఎస్ ముఖ్యులందరికీ కేసుల చట్రం బిగుసుకుంటుండటంతో%ఔ% చిన్నబాస్కు పార్టీ నేతల సహకారం కూడా పూర్తి స్థాయిలో లభించడం లేదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయినా తనదైన వ్యూహాలు అమలు చేస్తున్న కేటీఆర్ బనకచర్ల అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యతను బీఆర్ఎస్వీకి అప్పగిస్తూ తాజా కార్యక్రమానికి రూపకల్పన చేశారు%ఔ%. విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం. అందుకు తగ్గట్లుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కార్యచరణ సిద్ధంచేశారు. బనకచర్ల ప్రాజెక్టుపై జంగ్ సైరన్ మోగించేందుకే ఈ నెల 19 నుంచి విద్యాసంస్థల్లో బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. అందులో భాగంగా ఈ నెల 26న ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ వీఎన్ఆర్ గార్డెన్స్ లో బీఆర్ఎస్వీ విభాగం రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నారు. ఆ ప్రోగ్రాం ఉదయం సెషన్ ను మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రారంభిస్తుండగా%ఔ% సాయంత్రం సెషన్ లో కేటీఆర్ పాల్గొని దిశానిర్దేశం చేయనున్నారు. బనకచర్ల ప్రాజెక్టుతో నష్టాలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టాలని చూస్తున్నారు. పార్టీనే ప్రాణమంటున్న అన్నాచెల్లెలు. కల్వకుంట్ల అన్నాచెల్లెల్లు ఇద్దరూ ఎవరికి వారే పార్టీ తమకు ప్రాణం అంటూనే .. ఎవరికి వారు సొంతంగా యాక్షన్ప్లాన్లు ప్రకటించడం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది. వారిద్దరు ప్రత్యక్షంగా ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోపోతున్నా%ఔ% ఎవరికి వారు సొంత కార్యచరణ నడిపించడానికి చూస్తుంటే %ఔ% దానిపై కేసీఆర్ మౌనంగానే ఉంటూ ఫాంహౌస్కే పరిమితమవుతున్నారు. ఆ క్రమంలో తాజాగా ఈ పోటాపోటీ శిక్షణ కార్యక్రమాలు గులాబీ పార్టీని మనుగడను మరింత డైలమాలోకి నెట్టేస్తున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది

# నిండుకుండలా మారిన ప్రాజెక్టులు..

**హైదరాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్, జూలై 26:**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడన ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం, నాగార్జున సాగర్ సహా వివిధ ప్రాజెక్టులలో నీటి మట్టాలు పెరుగుతున్నాయి.కర్ణాటకలోని జలాశయాల నుంచి నీటిని విడుదల చేస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్టులోకి 80 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా, 7 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 1,49,526 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. ప్రస్తుతం 882.80 అడుగులుగా ఉంది. శ్రీశైలం నుంచి నీటితో నాగార్జునసాగర్ నిండుకుండలా మారింది.ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం 579 అడుగులుగా కొనసాగుతుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటి నిల్వ 279 టీఎంసీలుగా కొనసాగుతుంది. ఇన్ ఫ్లో 120635 క్యూసెక్కులు కాగా ఔట్ ఫ్లో 6598 క్యూసెకులుగా కొనసాగుతుంది. సాగర్ నుంచి కుడి కాలువ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 3,972 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నిర్మల్ జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులో వరద నీరు ఆశించిన స్థాయిలో రాకపోవటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో నీటిమట్టం గత ఏడాది కంటే తక్కువగా నమోదు అవుతుంది. ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 10.91 అడుగులు(90) టీఎంసీలు కాగా ప్రస్తుతం 10.68(21) టీఎంసీలు మాత్రమే నీరు నిల్వ ఉంది. గత ఏడాది ఇదే సీజన్లో 10.71(29 టీఎంసీలు) నీరు నిల్వ ఉంది. గోదావరి పరిహాక ప్రాంతమైన మహారాష్ట్రలో భారీ వర్షాలు లేకపోవడంతో ప్రాజెక్టులోకి స్వల్పంగా 26.05 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టు పూర్తి నీటిమట్టం 700 అడుగులు కాగా ప్రస్తుతం 695 అడుగులకు చేరుకుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పాలేరు, వైరా, కిన్నెరసాని, తాళి పేరు జలాశయాల్లో కి వరద నీరు వచ్చి చేరుతోంది. వైరా జలాశయం పూర్తిస్థాయికి మించి ప్రవహిస్తుంది, భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 22 అడుగులకు చేరుకుంది. సింగభూపాలెం చెరువు అలుగు పారుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల పరిధిలోని కిన్నెరసాని జలాశయం నుంచి 2 గేట్లుఎత్తి 8,000 క్యూసెక్కుల నీటిని బయటికి పంపనున్నట్లు జెన్కో అధికారులు ప్రకటించారు. జలాశయం పూర్తిస్థాయి సామర్థ్యం 407 అడుగులు కాగా, ప్రస్తుత జలాశయం నీటిమట్టం 404.40 అడుగులకు చేరుకుంది. చర్ల మండలంలోని తాళిపేరు ప్రాజెక్టుకు భారీగా



వరద నీరు వచ్చి చేరుతోంది. ప్రాజెక్టుకు 22, 992 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో నీటిపారుదల శాఖ అధికారులు 7 గేట్లు ఎత్తి 24,905 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం స్వల్పంగా పెరుగుతున్నది. గురువారం సాయంత్రం 20 అడుగులు ఉన్న గోదావరి నీటిమట్టం శుక్రవారం సాయంత్రం ఏడు గంటలకు 26 అడుగులకు చేరుకొని ఇంకా పెరుగుతూనే ఉన్నది. గోదావరి ఎగువన ఉన్న పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా గోదావరి నీటిమట్టం పెరుగుతున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 26 అడుగులకు చేరుకోవడంతో 9,32,288 క్యూసెక్కుల నీరు దిగువకు ప్రవహిస్తున్నది.

# ఫ్యూచర్ శంషాబాద్...



**హైదరాబాద్, జూలై 26:**దేశవ్యాప్తంగా విమానాశ్రయాల సమీప ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ బూమ్ కొనసాగుతోంది. ముఖ్యంగా హైదరాబాద్ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని చుట్టుముట్టిన గ్రామాలు, పట్టణాల్లో భూముల ధరలు ఆశ్చర్యకరమైన రీతిలో పెరిగినట్లు తాజా అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. కరోనా తర్వాతి కాలంలో ం అంటే 2021 నుంచి 2025 మధ్య ం ఈ పెరుగుదల మరింత వేగంగా నమోదైందని నివేదికలు చెబుతున్నాయి. విమానాశ్రయానికి 50 కిలోమీటర్ల పరిధిలో డిమాండ్ కొనసాగుతోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.విమానాశ్రయం అభివృద్ధికి ముందు, శంషాబాద్ పరిధిలో భూముల రేట్లు చాలా తక్కువగా ఉండేవి. 1990ల చివరలో చదరపు గజం ధర రూ.500లోపే ఉండేదని అప్పటి రియల్ ఎస్టేట్ డీలర్లు చెబుతున్నారు. కానీ ఇప్పుడీ ప్రాంతం పూర్తిగా మారు రూపం దాల్చింది. శంషాబాద్, బుద్వేల్, సాతంరాయి, మామిడిపల్లి, తుక్కుగూడ వంటి ప్రాంతాల్లో గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్మెంట్లు, విల్లా ప్రాజెక్టులు భారీగా నిర్మాణంలో ఉన్నాయి. ఇవన్నీ విమానాశ్రయానికి 25-50 కిలోమీటర్ల పరిధిలో ఉన్నాయిరియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ స్క్వేర్యార్డ్స్ ప్రకారం, గత ఐదేళ్లలో విమానాశ్రయం సమీప భూగర్భాలు సగటున 74 శాతం ధరల పెరుగుదలను చవిచూశాయి. అపార్ట్మెంట్ల ధరలు చదరపు అడుగుకు రూ.6,000 నుంచి రూ.8,000 మధ్యగా ఉండగా, ఇతర ప్రముఖ ప్రాంతాల్లో అదే చదరపు అడుగు ధర రూ.9,000 నుంచి రూ.11,000 వరకు ఉంది. స్థలాల విషయంలో చూస్తే, విమానాశ్రయం సమీపంలో చదరపు గజం ధరలు రూ.55,000 నుంచి రూ.60,000 మధ్య ఉన్నాయి. అదే సమయంలో ఇతర నగర ప్రాంతాల్లో ఇవే రేట్లు రూ.75,000 నుంచి రూ.80,000 వరకు వెళుతున్నాయి.వాస్తవానికి ఇప్పటివరకు శంషాబాద్ చుట్టుపక్కల అభివృద్ధి ఆశించిన స్థాయికి చేరలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జీవో 111 పరిమితులు, పరిశ్రమలు లేకపోవడం వంటి కారణాలు ప్రధానమైనవని వారు చెబుతున్నారు. అయినప్పటికీ, గత నాలుగైదేళ్లుగా దక్షిణ హైదరాబాద్ వైపు అభివృద్ధి బాగా ఊపందుకుంది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో ఎకరం స్థలానికి రూ.4 కోట్లు పలుకుతుండగా, ఇంకా కొన్ని ప్రాంతాల్లో చదరపు గజం రూ.5,000 నుంచి రూ.10,000 మధ్యలో దొరికే అవకాశముంది. విల్లాల ధరలు రూ.కోటికి పైగానే ఉంటున్నాయి.ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ముఖ్యంగా శంషాబాద్, తుక్కుగూడ, మహేశ్వరం ప్రాంతాల్లో మౌలిక వసతుల విస్తరణకు ప్రణాళికలు రూపొందించబడుతున్నాయి. నాగోల్ నుంచి ఆరంఘర్ మీదుగా విమానాశ్రయం వరకు మెట్రో రైలు విస్తరణ (లైన్ 2ఏ) ప్రతిపాదించబడింది. రాజేంద్రనగర్లో కొత్త హైకోర్టు భవనం నిర్మాణం జరుగుతోంది. శ్రీశైలం-నాగార్జునసాగర్ రహదారుల మధ్యలో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం జరగనుంది, ఇది విమానాశ్రయానికి 40 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో విస్తరణ యోచనలో ఉంది. మహేశ్వరం పారిశ్రామిక హబ్గా మారుతోంది. ఇటీవల ఓ జ్యువెలరీ తయారీ యూనిట్కు సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవం కూడా జరిగింది.పలు బడా నిర్మాణ సంస్థలు రిటైర్మెంట్ హోమ్స్, టౌన్షిప్లు నిర్మించేందుకు భూముల సేకరణ చేపట్టాయి. ఇప్పటికే పలు విద్యాసంస్థలు, ఆధ్యాత్మిక కేంద్రాలు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతున్నాయి. ప్రాంతీయ వలయ రహదారి పూర్తయ్యే దశలో ఉండటంతో, శంషాబాద్ పరిధి రాబోయే కాలంలో భారీగా అభివృద్ధి చెందే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# బీసీ హాస్టల్ లో ఎలుకల హల్ చల్

**హుజూరాబాద్:**హుజూరాబాద్ లో మహాత్మా జ్యోతిరావు పూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ లో ఎలుకలు హల్ చల్ చేస్తున్నాయి. ఇద్దరు విద్యార్థులు రక్షిత్, యశ్వంత్ ను కొరికాయి. అనుమానం తో పది మంది విద్యార్థులను ప్రిన్సిపల్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. విద్యార్థులను ఎలుకలు కొరికిన విషయంపై అధికారులు విచారణ చేపట్టారు. మహాత్మా జ్యోతిరావు పూలే జాయింట్ సెక్రటరీ తిరుపతి, కరీంనగర్ రీజనల్ కోఆర్డినేటర్ అంజలి రెసిడెన్షియల్ హాస్టల్ ను సందర్శించారు. గత రెండు రోజుల్లో పదకొండు మంది విద్యార్థులను ఎలుకలు కోరికినట్టు నిర్ధారించారు. సిబ్బంది నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు.

## నాటు తుపాకుల కలకలం ..

**స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**ఖమ్మం:**ఖమ్మం జిల్లా కల్లూరు మండలం తాళ్లూరి వెంకటాపురం గ్రామం లో పోలీసులు అనుమతులు లేని నాటు తుపాకులను స్వాధీనం చేసుకోవడం కలకలం రేపింది.తాళ్లూరి వెంకటపురం గ్రామంలో చెరువు వద్ద కాపలాదారులైన ఘంటసాల లక్ష్మీనారాయణ, పెద్దిరాజు అనే ఇద్దరు వ్యక్తులు నాటు తుపాకులు కలిగి ఉన్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడులు జరిపారు. నిందితులనుంచి అనుమతులు లేని రెండు నాటు తుపాకులు, గన్ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్స్ లేకుండా నాటు తుపాకీ కలిగి ఉండడంతో ఇద్దరి వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కల్లూరు పోలీసులు తెలిపారు.

వార్తాతరంగాలు ఆదివారం 27 జులై 2025

## భూసేకరణ పూర్తి చేయాలి



**జోగులాంబ గద్వాల,జులై26(స్కై న్యూస్):** జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పరిధిలో పెండింగ్‌లో ఉన్న భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పెండింగ్ ఆయకట్టు భూ సేకరణ పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జవహర్ నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు (కుడి కాలువ) కు సంబంధించి భూసేకరణ పనులను సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. భూసేకరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే రైతులకు నోటీసులు అందజేయడం జరిగినందున, భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కింద 99/బి, 100 ప్యాకేజీ కింద మంజూరైన చెక్కులను అందజేసేసి భూములను వెంటనే స్వాధీనం చేసుకొని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సమన్వయలతో పనులను వేగవతంగా చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసరావు, ఇరిగేషన్ శాఖ డి ఈ, ఏ ఈ లు, గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ధరూర్ తహసిల్దార్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్మోకింగ్ థ్రిల్స్.. బట్ ఇట్ కిల్స్

**పాఠశాల విద్యార్థుల ర్యాలీ**




**జడ్చర్ల, జూలై 26 (స్కై న్యూస్)** పాఠశాల పరిసర ప్రాంతాలలో పొగాకు ఉత్పత్తులు నిషేధించాలని నినదిస్తూ జడ్చర్లలో సంస్కార్ పాఠశాల విద్యార్థులు ఊరేగింపు నిర్వహించారు. పొగాకు వాడకానికి వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన కల్పించే విధంగా వినూత్న కార్యక్రమాలు చేపట్టాలనే విద్యాశాఖ ఉత్తర్వులతో శనివారం నాడు జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో గల సంస్కార్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పట్టణ పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్లకార్ట్స్ చేత పట్టుకొని చేయొద్దు చేయొద్దు కుటుంబాన్ని ఆగం చేయొద్దు , నిషేధిద్దాం నిషేధిద్దాం పొగాకు వాడకాన్ని నిషేధిద్దాం , స్మోకింగ్ థ్రిల్స్ బట్ ఇటు కిల్స్ , మానాలి మానాలి పొగాకు వాడకం మానాలి మానాలి మానాలి పొగాకు అమ్మకం మానాలి అనే నినాదాలు చేస్తూ కొత్త బస్టాండ్ సమీపంలోని ఫ్లైఓవర్ క్రింద మనోహరంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్తులో పొగాకు అనే మహమ్మారి జోలికి పోకుండా విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ అదేవిధంగా గ్రామంలోని యువత మరియు పెద్దవారు పొగాకు వాడకూడదని పొగాకు వాడకం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపిస్తాయని సందేశాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్.శిల్ప, యాజమాన్య సభ్యులు జి.రాధిక ,సందీప్ గడ్డం, ఎ.తేజ శ్రీ, కె.కళ్యాణ్ ,ఉపాధ్యాయులు కిరణ్మయి, సంధ్య,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ లో ఓపెన్ ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ పరీక్షలు..

**జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్**



**నాగర్ కర్నూల్ జులై 26( స్కై న్యూస్)**తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్ సి ఇంటర్మీడియట్ పరీక్షలు సెప్టెంబర్ 2025 లో నిర్వహించుటకు గాను డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ వారు నిర్ణయించడం జరిగిందని కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ తెలిపారు. 2025 -26 విద్య సంవత్సరంలో అడ్మిషన్ పొందిన మరియు గతంలో ఫెయిల్ అయిన విద్యార్థులు వారికి సంబంధించిన ఏఐ కో-ఆర్డినేటర్ ని సంప్రదించి నిర్ణిత సమయంలో ఫీజు చెల్లించలని పరీక్ష రుసుముకు కేవలం మీసేవ మరియు టీఎస్ ఆన్లైన్ నందు మాత్రమే చెల్లించగలరు ఏమైనా సందేహాలు ఉంటే ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ సెల్ నెంబర్ 988 5683314 కు ఫోన్ చేసి సంప్రదించగలరు ఫీజు వివరాలు ఎలాంటి ఫైన్ లేకుండా ఈనెల 27 నుండి ఆగస్టు 5వ తేదీ వరకు 25 రూపాయల ఫైన్ తో ఆగస్టు 6 నుండి 10 వరకు 50 రూపాయల ఫైన్ తో 11 నుండి 15వరకు ఈ మూడు పరిస్థితుల్లో కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఫీజు చెల్లించడానికి 16 నుండి 18. వరకు అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ కంచర్ల శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు

## ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరం

**వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్న**
**ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి...**
**బీఆర్ఎస్వి అధ్యక్షుడు, అధికార ప్రతినిధి మామిళ్ళపల్లి శరత్**

**షాద్నగర్ 26(స్కైన్యూస్):**ఈరోజు ఉదయం షాద్ నగర్ పట్టణ చౌరస్తాలో బైక్ పై వెళుతున్న ఇద్దరు తండ్రి కూతురును ట్యాంకర్ ఢీకొనడంతో ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి మశ్చందర్, కూతురు మైత్రి ల కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా సహాయం అందించాలని, తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని బీఆర్ఎస్వి అధ్యక్షుడు, అధికార ప్రతినిధి మామిళ్ళపల్లి శరత్ డిమాండ్ చేశారు. తండ్రి కూతుర్లు దుర్మరణం పాలవడం చాలా విచారకరమైన సంఘటనని, ఆ విషయం తెలిసి ఎంతో దిగ్భ్రాంతి చెందానని, ఆ విషయం తన హృదయాన్ని ఎంతో కలచివేసిందని మామిళ్ళపల్లి శరత్ ఈ సందర్భంగా తెలిపారు. వర్షాకాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలతో ఉండాలని, వాహనాలను జాగ్రత్తగా నడపాలని, ఒక నిండు ప్రాణం విలువ పోయినప్పుడు తెలుస్తుందని, ఒక ఇల్లు పెద్దదిక్కుని కోల్పోతే ఎంత బాధ పడాల్సి వస్తుందో అందరు గమనించాలని కోరారు. మృతి చెందిన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు...

## రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు మరణించడం బాధాకరం..

**వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి..**
**కురుస్తున్న వర్షాలకు తగిన జాగ్రత్తలను పాటించాలి..**
**మున్సిపల్ మాజీ చైర్మన్ కొందూటి నరేందర్..**



**షాద్ నగర్26(స్కైన్యూస్)** ముఖ్య కూడలి రోడ్డు పట్టణానికి చెందిన తండ్రి కూతురు మృతి చెందడం బాధాకరమని మున్సిపల్ మాజీ చైర్మన్ అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పట్టణానికి చెందిన మచ్చేందర్, తన కూతురు మైత్రి నీ కాలేజ్ కోసం బస్టాండ్ లో దింపేందుకు బైక్ పై వస్తున్నవారిని లారీ ఢీకొన్న ప్రమాదంలో తండ్రి కూతురు మృతి చెందడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. అదే విధంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలందరూ ముఖ్యంగా వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ జాగ్రత్తగా తమ వాహనాలను నడపాలని సూచించారు....

## పాల్వంచ టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్
# పాఠశాల ఆకస్మిక తనిఖీ

**విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**పాల్వంచ జూలై 26 (స్కై న్యూస్ ):**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ఠాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కమల వీరుడు.. రామచంద్రుడు


**నూతన అధ్యక్షుడిని ఘనంగా స్వాగతించిన బిజెపి నేతలు..**
**జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు సైతం ఘన స్వాగతం...**
**తిమ్మాపూర్ చౌరస్తాలో కమలనాధుల సందడి..**
**మొదటిసారి ఉమ్మడి పాలమూరు జిల్లాకు రాంచందర్రావు..**
**ఇది బిజెపికి శుభ పరిణామం అంటున్న నాయకులు**



కార్యకర్తగా అడుగుపెట్టి, పార్టీ అధ్యక్షుడిగా బాధ్యతలను చేపట్టి ఉమ్మడి పాలమూరు జిల్లాలో తొలిసారి అడుగు మోపిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు తిమ్మాపూర్ వద్ద ఘన స్వాగతం లభించింది. ఆయనతోపాటు పార్టీ జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణకు కూడా నాయకులు ఘనస్వాగతాన్ని పలికారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు అందే బాబయ్య, పాలమూరు ట్రస్ట్ అధినేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పూర్ణ కుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. తిమ్మాపూర్ వద్ద గల వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు చేయించారు. పెద్ద ఎత్తున బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. కట్ట సుధాకర్, చేవెళ్ల మహేందర్, పాపారావు, దేపల్లి అశోక్ గౌడ్, చెంది మహేందర్ రెడ్డి, పవన్ కుమార్, వెంకటేష్ గుప్తా, మనోహర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రణధీర్ గౌడ్, మహేందర్ రెడ్డి, ప్యాట అశోక్, వంశీకృష్ణ, మల్చలం మురళి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిని ఘనంగా స్వాగతించిన బిజెపి నేతలు.. జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు సైతం ఘన స్వాగతం...తిమ్మాపూర్ చౌరస్తాలో కమలనాధుల సందడి..మొదటిసారి ఉమ్మడి పాలమూరు జిల్లాకు రాంచందర్రావు..ఇది బిజెపికి శుభ పరిణామం అంటున్న నాయకులు. బిజెపి బలోపేతం అవుతుంది.. నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన రామచంద్రరావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో అత్యంత బలోపేతమైన శక్తిగా ఎదుగుతుందని బిజెపి రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆయన ఆధ్వర్యంలో పనిచేసే ఘనవిజయం సాధిస్తామని పేర్కొన్నారు. ఆయన రాకతో కార్యకర్తలలో ఆత్మవిశ్వాసం పెరిగిందని అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో జాతీయ నాయకురాలు సుష్మా స్వరాజ్ ను, 2018 ఎన్నికల్లో జాతీయ అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాను, అదేవిధంగా ఎంతో మంది నాయకులకు స్వాగతం పలికిన తిమ్మాపూర్ గడ్డ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. గ్రామ గ్రామాన బిజెపిని బలోపేతం చేసి అధికారంలోకి వస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు..

## ఘనంగా ముగిసిన భజన సప్తాహం

**పాదయాత్రతో పవిత్ర కృష్ణా జలాలతో అభిషేకాలు**



**జోగులాంబ గద్వాల, జూలై 26 (స్కై న్యూస్):**ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గత శనివారం నుండి నిర్వహించిన భజన సప్తాహం శనివారంతో ఘనంగా ముగిసింది. జోగులాంబ గద్వాల జిల్లాలోని పలు గ్రామాల భజన మండలి భక్తులు పాల్గొని దైవ నామ సంకీర్తనలు ఆలపించి సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ పలువురు స్వామివారి సేవలో తరించారు. ఈ సందర్భంగా శనివారం ఉదయం కృష్ణా నది జలాలతో పాదయాత్ర ద్వారా మల్దకల్ గ్రామానికి చేరుకున్న వాల్మీకి పూజారులు అర్చకులు దేవత విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో మూలవిరాట్యుతోపాటు గోవిందరాజస్వామి ఆంజనేయ స్వామి శివాలయంలో అభిషేకం నిర్వహించి మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి పట్వారి అరవిందరావు మధుసూదనాచారి గ్రామస్తులు భక్తులు భజన మండలి సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం భజన మండలి సభ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సప్తాహ భజనకు సహకరించిన భజన మండలి సభ్యులు అన్నదాన దాతలు గ్రామస్తులు భక్తులకు దేవాలయ సిబ్బందికి ఆలయ సిబ్బందికి యోగేశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి హార్మోనిస్ట్ పచర్ల రాఘవేంద్ర చారి కి చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సప్తహభజన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు నల్లారెడ్డి పెద్దొడ్డి, రెండవ రోజు ఐజ బోజ్జయ్య, మూడవరోజు రాముడు ఆరగిద్ద, 5వ రోజు మంగలి మల్దకల్ మల్దకల్, ఆరవ రోజు సిద్దు నర్సింలు అండ్ బ్రదర్స్ మల్ధకల్, అలాగే చివరి రోజు బి.ఎన్. నర్సింలు శేషంపల్లి గ్రామం వాస్తవ్యులు అన్నదానం నిర్వహించారు.

## 3 కోట్ల వ్యయం తో సీ.సీ రోడ్డు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి కు భూమి పూజ చేసి ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, జులై 25 (స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు 3 కోట్లు వ్యయంతో సీ.సీ రోడ్డు, డ్రైనేజీ, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగినది. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు దడవాయు లకు, హమాలీ లకు, చాట కూలీలకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేయడం జరిగినది.త్వరగా సీ.సీ రోడ్డు, డ్రైనేజీ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులను పూర్తిచేసి ప్రజలకు, రైతులకు అందుబాటులో తీసుకొని రావాలి కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్యులకు ప్రశిక్షణా తరగతులు



**కొత్తగూడెం జూలై 26( స్కై న్యూస్ ):**శ్రీ సరస్వతి శిశు మందిర్, బొల్లోరు గూడెం,పాల్వంచ పాఠశాల లో , వరంగల్ ,ఖమ్మంవిభాగ్ లో పనిచేస్తున్న ఆచార్యులకు రెండు రోజులు ప్రశిక్షణ తరగతులు జరుగుతున్నాయి. శిశు ప్రాథమిక విద్యార్థులకు విద్యా బోధన చేయుటలో మెలకువలను దిశా నిర్దేశం చేయుటకు ఉన్నత విద్యా ప్రమాణంలో మంచి ప్రావీణ్యం కలిగిన శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత ఆచార్యులు పర్యవేక్షణలో భాగంగా శిక్షణ శిబిరంలో శిక్షణను అందిస్తున్నారు ఈ శిక్షణ తరగతులకు 10 పాఠశాలల ఆచార్యులు 70 మంది హాజరయ్యారు ఈ విద్యా శిక్షణ కార్యక్రమంలో విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ చింతకింది కృష్ణ మూర్తి, విభాగ్ సెక్రటరీ శ్రీనివాస్,శ్రీ సరస్వతీ శిశు మందిర్ కార్యదర్శి ఆకుల ఆనంద్, విభాగ్ సహ కార్యదర్శి పిల్లి రాజేశ్వర రావు,శ్రీ సరస్వతీ శిశు మందిర్ కొత్తగూడెం జిల్లా కేంద్ర కోశాధికారి ఆర్ ఎస్ రామానుజమ్,శ్రీ సరస్వతీ శిశు మందిర్ బొల్లోరి గూడెం ప్రధానాచార్యులు జె సుజాత,భద్రాచలం ప్రధానాచార్యులు గీత, ఖమ్మం శ్రీ రామకృష్ణ విద్యాలయ ప్రధానాచార్యులు సంతోష గౌతం లు పాల్గొన్నారు

## బీచుపల్లి రాయుడిని దర్శించుకున్న భక్తులు



**జోగులాంబ గద్వాల, జూలై 26 (స్కై న్యూస్):**ఎర్రవల్లి మండలం బీచుపల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని శనివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారినీ దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. సమీపంలోని పవిత్ర కృష్ణా నదిలో స్నానమాచరించి శివాలయం, శ్రీరామాలయం, సరస్వతి ఆలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామన్ గౌడ్, అర్చకులు మారుతి, వాల్మీకి పూజారులు భక్తులకు అందుబాటులో ఉండి సేవలందించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, పెబ్బేరు, కర్నూలు, వనపర్తి తదితర ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

# జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేయాలి

**నారాయణపేట జూలై 26 (స్కై న్యూస్)** నారాయణపేట జిల్లాలో జనరిక్ మందుల దుకాణాలను ఏర్పాటు చేసేందుకు వైద్య శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్ సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో వైద్యశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జీవో 54 ప్రకారం ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించి, జనరిక్ మందుల ప్రమోట్ చేసేలా చూడాలని చెప్పారు. ప్రతీ ప్రభుత్వ ఆస్పత్రి సమీపంలో జనరిక్ మందుల దుకాణం ఏర్పాటు చేయించేందుకు వైద్య శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఎన్ని జనరిక్ మెడికల్ స్టోర్ లు ఉన్నాయని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా జిల్లాలో మక్తల్, కోస్గి, నారాయణపేట పట్టణంలో మొత్తం మూడు ఉన్నాయని పీవో బిక్షపతి తెలిపారు. అయితే ఆ మూడింటితో పాటు మరికొన్ని జనరిక్ మెడికల్ స్టోర్స్ ఏర్పాటు చేసేందుకు వారం రోజులలో ప్రణాళిక ను తయారు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా అప్పక్ పల్లి వద్ద ఉన్న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో జనరిక్ మెడికల్ స్టోర్ ను వీలైనంత తొందరగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జనరిక్ మెడికల్ స్టోర్ ను డీఆర్ డీ ఏ ద్వారా మహిళా సంఘాల సభ్యులు, లేదా స్వచ్ఛంద సంస్థ సభ్యులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులలో ( బీ ఫార్మసీ చేసిన వారు) ఎవరైనా ఏర్పాటు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉందని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చెప్పారు. కేంద్రం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు వైద్యులు జనరిక్ మందులనే రాయాలని ఆయన స్పష్టం చేశారు. వారం రోజుల్లో జనరిక్ మెడికల్ స్టోర్ లను ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ మొగులప్ప, వైద్య విధాన పరిషత్ నుంచి ఏ వో గంగాధర్, జిల్లా ఆస్పత్రి వైద్యులు శైలజ, ఆదిత్య, ఐఎంఏ ( ఇండియన్ మెడికల్ అసోసియేషన్) జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లికార్జున్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఫార్మసిస్ట్ తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.




# థాంక్యూ ఎమ్మెల్యే గారు..

**సీఎస్కే ప్యారడైజ్ కాలనీ మెయిన్ రోడ్డుకు మహార్దశ**

**షాద్ నగర్ 10వ మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకురాలు శ్రావణి**

**షాద్నగర్ 26(స్కైన్యూస్):** షాద్ నగర్ పట్టణంలోని పదవ వార్డు పరిధిలో గల సీఎస్కే పారడైస్ కాలనీ మెయిన్ రోడ్డు సిసి రోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. నాలుగు కోట్ల నిధులతో ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని వార్డు మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ మహిళా నాయకురాలు శ్రావణి మీడియాకు తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాలతో వెంటనే పనులు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆమె మీడియాకు తెలిపారు. సీఎస్కే అదేవిధంగా ఇతర కాలనీల విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో చొరవ చూపుతూ ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలను విను వెంటనే చేపట్టడం శుభసూచకమని ఆమె పేర్కొన్నారు. ఎంతోకాలంగా ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎట్టకేలకు ఎమ్మెల్యే శంకర్ చొరవతో మౌలిక సదుపాయాలు ఏర్పడుతున్నాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు..



# కళ్యాణ్ లక్ష్మి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



**బూర్గంపాడు జూలై 25( స్కై న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలో కళ్యాణ్ లక్ష్మి నూతన రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరుకావడం జరిగింది ఘనంగా అధికారులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన 29 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ సంబంధించిన చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయ వెంకటేశ్వర్లు.సుమారు 1000 మంది కి మండలంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు జరిగాయి ఆ పత్రాలను లబ్ధిదారులకు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న పలు పథకాల వివరాలు తెలియజేశారు రాబోయే వరదలు కు అధికారులు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది అధికారులు సెలవులు పెట్టకుండా అందుబాటులో ఉండాలని సూచన చేశారు.ఈ నియోజకవర్గానికి భారీగా నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని అలాగే ఇందిరా మీ ఇల్లు రాని వారికి కూడా రాబోయే రోజుల్లో అర్హత పరిశీలించి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు తన కోటాలో అందజేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## నారాయణపేట- కోడంగల్ ఎత్తిపోతలకై భూములు కోల్పోతున్న రైతాంగానికి భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్ విలువ ప్రకారంగా నష్టపరిహారం చెల్లించాలి

**నారాయణపేట జూలై 26 (స్కై న్యూస్ )** అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా ప్రథమ మహాసభలు జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో జరిగినాయి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి గత కార్యక్రమాల రిపోర్టును మహాసభలో ప్రవేశపెట్టగా ప్రతినిధులు చర్చించి కార్యదర్శి నివేదికను ఆమోదించడం అయినది. అనంతరం గత ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పనకై రైతు సంఘం నూతన కార్యవర్గంగా అధ్యక్షులుగా సి భగవంతు, ఉపాధ్యక్షులుగా వెంకటరెడ్డి, చెన్నారెడ్డి,కొండ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా బి యాదగిరి, సహాయ కార్యదర్శులుగా బి నారాయణ, ఏ బాలకృష్ణ, ఏ రాములు, కోశాధికారిగా జి కృష్ణయ్య తో పాటు పదిమంది కమిటీ సభ్యులను రాష్ట్ర ఉపాధ్యక్షులు బి రాము ప్రవేశపెట్టగా సభ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మహాసభ తీర్మానాలు 1) నారాయణపేట- మక్తల్- కొడంగల్ ఎత్తిపోతల సందర్భంగా భూములు కోల్పోతున్న రైతాంగానికి ప్రభుత్వం భూమికి భూమి లేదా బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం గా నష్టపరిహారం చెల్లించాలి, 2) రాష్ట్ర రైతంగానికి ఎరువులు, యూరియా కొరతను నివారించాలి, కృత్రిమ కొరత సృష్టిస్తున్న దళారి వ్యవస్థను అరికట్టాలి. 3) జిల్లాలో చిత్తనూరు గ్రామ శివారులో నడుస్తున్న ఇత్తనాల్ కంపెనీ, హిందూపూర్ గ్రామ శివారులో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇత్తనాల్ కంపెనీ యజమాన్యం పొల్యూషన్ నివారణ చర్యలు చేపట్టాలి.4 ) రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతాంగానికి ఇచ్చిన హామీలు పూర్తిస్థాయి రుణమాఫీ, యాసంగి ధాన్యం పండించిన రైతులకు బోనస్ తక్షణమే చెల్లించాలి.5) కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మన్ యోజన పథకం ద్వారా ఆరువేల రూపాయల నుండి 12,000 రూపాయలకు పెంచాలి. 6) నూతన వ్యవసాయ మార్కెట్ విధానం బిల్లును రద్దుచేసి మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేసి అమలు చేయాలి. ఈ తీర్మానాలను ప్రవేశపెట్టగా సభామోదించడమైనది. సభల ముగింపు ఉపన్యాసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ మాట్లాడుతూ నూతన ఆర్థిక విధానాలు, హరిత విప్లవం పేరిట రైతాంగానికి తీవ్రమైన పెట్టుబడి బారమవుతుందన్నారు తాము పండించిన పంటల ద్వారా పెట్టుబడులు రాక రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారన్నారు వీటి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగానికి సబ్సిడీలు అందిస్తూ పండిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలన్నారు అనంతరం సోదర ప్రజా సంఘాల నాయకులు ఏ ఐ పి కె ఎం స్ జిల్లా అధ్యక్షులు సలీం, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, అరుణోదయ జిల్లా అధ్యక్షులు రాములు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్ నూతన కార్యవర్గాన్ని తమ సందేశం ద్వారా మద్దతు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం నాయకులు సుభాష్, చంద్రాములు, అంజప్ప, తాయప్ప తదితరులతో పాటు వ్యవసాయ పనులు దండిగా ఉన్న మహాసభల విజయవంతానికై వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం: ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**అమరచింత పట్టణంలోని మస్తీపురం క్రాస్ రోడ్డు దగ్గర ఇండియన్ పెట్రోల్ పంప్ ప్రక్కన ఉన్న మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు**

**దేవరకద్ర, అమరచింత జూలై 26 (స్కై న్యూస్):** అమరచింత మండల, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి.

ఈ సమావేశంలో అమరచింత మండల, పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మీకు అండగా ఉంటాం అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేస్తే సహించేది లేదు అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటాలి హెచ్చరించారు.కష్టకాలంలో పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకే స్థానిక సంస్థల ఎన్నికలో అవకాశం ఇచ్చి వారిని గెలిపించుకుందాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమరచింత బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పదేళ్ల రేషన్ కార్డుల కలను సహకారం చేసింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**: దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**

**దేవరకద్ర, భూత్పూర్ జూలై 26 (స్కై న్యూస్):** భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో భూత్పూర్ మండల మున్సిపాలిటీ చెందిన రేషన్ కార్డ్ లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేసినట్లు తెలిపారు. పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు.పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుందన్నారు, అప్పుడు కానీ, ఇప్పుడు కానీ పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు పడ్డారని, పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టామని, అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఏడాదికి 13 వేల కోట్లు వెచ్చించి, రేషన్ షాప్ ల ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలియజేసారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, అందులో భాగంగా ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే సిలిండర్, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, రెండు లక్షల రుణమాఫీ చేశామని, సన్న బియ్యం ఇస్తున్నామని, త్వరలో రైతులకు బోనస్ వేస్తామని పేర్కొన్నారు.పదేళ్లలో బిఆర్ఎస్ చేయని అభివృద్ధిని, 18 నెలల కాలంలో చేసి చూపిస్తున్నామని, ముఖ్యంగా దేవరకద్ర నియోజకవర్గ వ్యాప్తంగా 3625 ఇండ్లు మంజూరు చేశామని, అందులో 2100 ఇండ్ల బేస్ మెంట్లు పూర్తయ్యాయని, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా విరామం లేకుండా పనిచేస్తుంటే, అధికార దాహంతో కేటీఆర్ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, కేటీఆర్ చెల్లని రూపాయి అని ఈ సందర్భంగా కేటీఆర్ తీరుపై మండిపడ్డారు.పాలమూరు అంటేనే కేసీఆర్‌కు చిన్నచూపని, అందుకే పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు తర్వాత ప్రారంభమైన కాళేశ్వరాన్ని పూర్తి చేశారని, కెసిఆర్ అవినీతి కారణంగా లక్ష కోట్లు పోసి కట్టిన కాళేశ్వరం మూడేండ్లకే కూలేశ్వరం అయిందని,కానీ కాంగ్రెస్హయాంలో కట్టిన శ్రీశైలం, నాగార్జున సాగర్, జూరాల ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కుచెదరలేదని పేర్కొన్నారు.గత ప్రభుత్వం పదేండ్లు పడావు పెట్టిన పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ప్యాకేజీ కోసం నిధులిస్తామని, ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఇప్పటికే ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇది మన పాలమూరు బిడ్డ శ్రీ. రేవంత్ రెడ్డికి పాలమూరు జిల్లా పై ఉన్న శ్రద్ధ అని పేర్కొన్నారు.అనంతరం కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ది దారులకు చెక్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఈ సంఘటన ఎంతో దురదృష్టకరం

**తండ్రి కూతురు ఇద్దరు ప్రాణాలను కోల్పోవడం నా హృదయాన్ని కలిసివేసింది**

**వర్షాకాలం వాహనాలను జాగ్రత్తగా నడపండి...**

**మీ కుటుంబాలు మీ పైనే ఆధారపడి ఉంటాయి... టాప్సన్ వెంకటేష్**

**షాద్నగర్ 26(స్కైన్యూస్):** ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని కూతురు కోరిక, తన కూతురిని బాగా చదివించి అత్యున్నతమైన స్థానంలో చూడాలని ఆ తండ్రి ఆశ ఒక లారీ రూపంలో ప్రాణాలు కోల్పోయి ఇద్దరు దుర్మరణం పాలవడం చాలా దురదృష్టకరమైన సంఘటనని, తండ్రి కూతురు మరణించిన వార్త విషయం నన్ను చాలా దిగ్భ్రాంతికి గురిచేసి నా హృదయాన్ని కలిచి వేసిందని టాప్ సన్ వెంకటేష్ చాలా బాధాతప్త హృదయంతో తెలిపారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించి తండ్రి కూతుర్ల ఆత్మకు శాంతి కలగాలని, ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, బాధ్యతగా వాహనాలు నడపాలని, అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు...



# కొన్నూరు విద్యార్థులకు షూస్, టై బెల్టులు పంపిణీ

**కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్.**

**దాత సయ్యద్ గూడూషాను అభినందించిన కలెక్టర్,ఎస్పీ**

**దేవరకద్ర, మదనాపూర్ జులై 26 (స్కై న్యూస్):** వనపర్తి జిల్లా మదనాపూర్ మండలం కొన్నూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్ గారి చేతుల మీదుగా షూస్, సాక్స్, టై బెల్టులను పంపిణీ చేశారు.కొన్నూరు గ్రామంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో చదువుతున్న దాదాపు 278 మంది విద్యార్థులకు ఇదే గ్రామానికి చెందిన బీసీ పొలిటికల్ జెఎసి వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ గూడుషా 60 వేల రూపాయల స్వంత డబ్బుతో షూస్, సాక్స్ టై బెల్టులు వితరణ చేశారు.కొన్నూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్య అతిథులుగా హాజరై పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ, డీఈవో, ఎంఈవో పాఠశాల సిబ్బంది దాత సయ్యద్ గూడూషాను శాలువాతో సన్మానించి అభినందించారు.పాఠశాలకు విచ్చేసిన కలెక్టర్ ఎస్పీ కి విద్యార్థులు, గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డీఈవో,స్థానిక ఎమ్మార్వో, ఎంఈవో, బావర్చి మహేష్, ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ అద్యక్షులు రవి యాదవ్, కన్వీనర్ కురుమన్న, ప్రధాన కార్యదర్శి అశోక్, కోశాధికారి నరసింహ మొగిలన్న, సి.మహేష్, మురళి, చాంద్ పాషా, కాకి మహేష్, పుట్ట మొగిలన్న మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.




వార్తాతరంగాలు
ఆదివారం 27 జూలై 2025

# సాగర్ కు భారీ వరద నీరు



**నల్గోండ:**భారీ బహుళార్థ సార్థక ప్రాజెక్టు నాగార్జునసాగర్ నిండుకుండలా మారడానికి చేరువలో ఉంది. ఎగువనున్న.. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి దాదాపు లక్ష ఇరవై వేల క్యూసెక్కుల నీరు వస్తున్నడంతో.. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు గాను ప్రస్తుతం 581 అడుగులకు చేరింది. వరద ఉధృతి ఇలాగే కొనసాగితే.. మరో రెండు, మూడు రోజుల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువలకు నీటి విడుదలతో పాటు మెయిన్ పవర్ హౌస్ ద్వారా పూర్తిస్థాయిలో విద్యుత్ ఉత్పత్తి జరగనుంది. ఇంకా, అదే రీతిలో ఇన్ఫ్లో కొనసాగితే సాగర్ డ్యామ్ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని దిగవకు విడుదల చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 285 టీఎంసీలకు చేరింది. దీంతో, సాగర్ ప్రధాన జల విద్యుత్ కేంద్రంతో పాటు కుడి ఎడమ కాలువలకు, హైదరాబాద్ తాగునీటి అవసరాల నిమిత్తం మొత్తంగా 31,851 క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు. ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు కు కూడా జూరాల, సుంకేసుల జలాశయాల ద్వారా లక్ష 40వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండగా కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పతి చేస్తు 69వేల క్యూసెక్కు, క్రస్ట్ గేట్ల ద్వార మరో 54వేల క్యూసెక్కుల నీరు ఇంకొక విడుదల చేస్తున్నారు అలాగే శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా మరో 30 వేల క్యూసెక్కుల నీటిని బయటకు వదులుతున్నారు..

# మలబార్ గోల్డ్ లో బ్రైడల్ జెవెలరీ షో ప్రారంభం



**హైదరాబాద్:**సోమాజిగూడలోని మలబార్ గోల్డ్, డైమండ్స్ లో 'బ్రైడల్ జెవెలరీ షో' ఈరోజు నుంచి ఆగస్టు 10 వరకు కొనసాగనుంది. ప్రదర్శనను పలువురు మోడళ్లతో కలిసి వినియోగదారులు ప్రారంభించారు. విభిన్న ప్రాంతాలు, సంస్కృతులు, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ నవ వధువుల కోసం కళాత్మకంగా రూపొందించిన ఆభరణాలను ప్రదర్శనలో ఉంచామని నిర్వాహకులు తెలిపారు. భారతీయ వారసత్వ ఆభరణాలు, హస్తకళారూపాల ఆభరణాల బ్రాండ్ 'డివైన్', వజ్రాభరణాల బ్రాండ్ 'మైన్', అన్ కట్ వజ్రాభరణాల బ్రాండ్ 'ఎరా' తదితరాలూ ఉన్నాయని పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రతి కొనుగోలుపై ప్రత్యేక రాయితీ ఇస్తామని ప్రకటించారు.

# క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

**ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు సకాలంలో పూర్తి చేయాలి.**

**వర్షాకాలంలో ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సహాయం అందించాలి..**

**ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి**






**కొత్తగూడెం జూలై 26( స్పై న్యూస్ ):**ప్రజా ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను సకాలంలో పూర్తి చేయాలని, పనులకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రెడ్డి అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దిశా సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నిర్వహించిన దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, పనుల పురోగతిపై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో తీసుకున్న నిర్ణయాలు తప్పకుండా అమలు చేయాలని పనులను త్వరితగతను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, పాము కాటు గురి అయ్యే వారికి కావలసిన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గం పరిధిలోని పట్వారి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా అవసరమైన సిబ్బందిని నియమించాలని అన్నారు. గుండాల మండలం లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు ఆసుపత్రిని ముప్పై పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచాలన్నారు. సీజనల్ వ్యాధులు అయినటువంటి మలేరియా,డెంగ్యూ, అతి సార ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.నేషనల్ హైవే ఆధ్వర్యంలో చేపడుతున్న రోడ్ల నిర్మాణం పై అధికారులు సరైన నివేదికలు ఇవ్వకుండా పనులు జాప్యం చేయడంపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులకు తగిన సమాచారం అందించాలని దాని ద్వారా పనులు త్వరితగతిన పూర్తి చేయగలమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామ సహాయం రెడ్డి పనులు పూర్తి చేయడంలో విఫలమైన కాంట్రాక్టర్లను గుర్తించి వారిని బ్లాక్ లిస్ట్ పెట్టాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో శిధిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలు, అంగన్వాడీ భవనాలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను త్వరితగతిన తొలగించి నూతన భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీలో వృద్ధులు వేలిముద్రలు పడకుండా ఇబ్బందులకు గురవుతున్నారని, కావున ప్రతి ఒక్క రేషన్ షాప్ నందు కౌంటర్లు ఏర్పాటు చేసి రేషన్ కార్డుకు ఫోన్ నెంబర్ అనుసంధానం చేయడం ద్వారా బియ్యం పంపిణీ చేయాలని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ ద్వారా రేషన్ కార్డుల సంఖ్య పెరిగిందని దానికి అనుగుణంగా రేషన్ షాపులను పెంచాలని దాని ద్వారా నిరుద్యోగులకు అవకాశం దొరుకుతుంది అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు మంజూరులో అలసత్వం ప్రదర్శిస్తే వారి పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిధులు మంజూరు చేయడంలో క్షేత్రస్థాయిలో ఆధార్ నెంబర్లు తప్పుగా నమోదు చేయడం వలన కొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో భాగంగా రైల్వే, బిఎస్ఎన్ఎల్, ఉపాధి హామీ పథకం, ఇంజనీరింగ్ తదితర శాఖల ద్వారా చేపడుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలపై చర్చించారు. పాఠశాలలో ప్రహరీ గోడల నిర్మాణం ఎక్కడైతే అవసరం ఉన్నదో అక్కడ నూతన పద్ధతి ద్వారా మట్టి ఇటుకలతో ప్రహరీ గోడలు నిర్మించవచ్చని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.ఆర్టికల్ 279 ద్వారా భవన నిర్మాణాలు, అదనపు తరగతి గదులు, రోడ్లు మంజూరు వంటి ప్రతిపాదనను అందజేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్ , భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ టూర్ ఖర్చు రూ.326 కోట్లు...



**న్యూఢిల్లీ, జూలై 26:**ప్రధాని నరేంద్రమోదీ.. తనకు వచ్చిన బహుమతులను, జ్ఞాపికలను ఆన్‌లైన్‌లో వేలం వేసి వచ్చిన డబ్బులను స్వచ్ఛంద సంస్థలకు ఇస్తుంటారు. ఇందులో స్వదేశంలోని జ్ఞాపికలతోపాటు విదేశాలకు చెందిన జ్ఞాపికలు కూడా ఉంటాయి. ఇక మోదీకి ఆస్తులు కూడా పెద్దగా లేవు. కానీ, మోదీ విదేశీ పర్యటనకు చేస్తున్న ఖర్చు మాత్రం మామూలుగా లేదు. కేవలం 5 ఏళ్లలో రూ.326 కోట్లు ఖర్చు అయ్యాయి. ఇది ఎవరో చెప్పిన లెక్క కాదు.. స్వయంగా కేంద్రమే పార్లమెంటుకు సమర్పించింది.మోదీ సాధారణంగా విదేశీ పర్యటనలకు వెళ్లరు. ఆ దేశాల నుంచి ఆహ్వానం వస్తేనే వెళ్లారు. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత పలు దేశాలకు వెళ్తున్నారు. పలు దేశాలతో సత్సంబంధాలు, వ్యాపార, వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. సైనిక, సాంకేతిక సహకారం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో మోదీ విదేశీ పర్యటన దేశ ఆర్థిక వ్యవస్థ, దౌత్య సంబంధాలు, అంతర్జాతీయ ఖ్యాతిని బలోపేతం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటుకు సమర్పించిన నివేదిక ప్రకారం, 2021 నుంచి 2024 వరకు ఈ పర్యటనల కోసం రూ.295 కోట్లు ఖర్చయ్యాయని పేర్కొంది. 2025లో యూఎస్ఏ, ఫ్రాన్స్ సహా ఐదు దేశాల పర్యటనలకు రూ.67 కోట్లు అదనంగా ఖర్చు కాగా, మొత్తం ఖర్చు రూ.362 కోట్లకు చేరింది.కేంద్రం ఈ ఖర్చులను వెల్లడిస్తూ, కొన్ని పర్యటనల గురించి సమాచారం దాచడం గమనార్హం. మారిషస్, కెనడా, బ్రెజిల్ వంటి తొమ్మిది దేశాల పర్యటనల ఖర్చు వివరాలు బహిర్గతం కాలేదు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓ బ్రియాన్ లేవనెత్తిన ప్రశ్నకు కేంద్రం లిఖితపూర్వక సమాధానం ఇచ్చినప్పటికీ, ఈ అస్పష్టత పలు అనుమానాలకు దారితీస్తోంది. ఈ ఖర్చులలో విమాన ఖర్చు, భద్రతా ఏర్పాట్లు, స్థానిక రవాణా, ఇతర లాజిస్టిక్స్ ఏ రీతిలో ఉన్నాయనే దానిపై స్పష్టత లేకపోవడం గమనార్హం.ఐదేళ్లలో మోదీ విదేశీ పర్యటనకు రూ.362 కోట్లు ఖర్చు అయిన నేపథ్యంలో అందుకు తగిన ఫలితం భారత్‌కు దక్కిందా అన్నది కూడా ఇప్పుడు చర్చనీయాంశమైంది. మోదీ పర్యటనలు భారతదేశానికి అంతర్జాతీయంగా గుర్తింపు, వాణిజ్య ఒప్పందాలు, దౌత్య సంబంధాలలో బలాన్ని తెచ్చాయని బీజేపీ, ఎన్డీఏ నేతలు సమర్థించుకుంటున్నారు. అమెరికా, ఫ్రాన్స్ వంటి దేశాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాలు భారతదేశ రక్షణ, సాంకేతిక, ఆర్థిక రంగాలలో ప్రయోజనాలను అందించాయి. అయితే, ఇంత భారీ ఖర్చు.. దేశంలోని ఆర్థిక సవాళ్లను పరిగణనలోకి తీసుకుంటే, ప్రతి రూపాయి ఖర్చుకు లెక్కలు ఉండాలని విపక్ష నేతలు సూచిస్తున్నారు.

## సైనికులే కాదు..ఈ దేశపు ప్రతి ప్రతి పౌరుడు దేశాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉండాలి

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుపిలుపు**

**కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని బిజెపి ఆద్వర్యం లో భారీ ర్యాలి**

**భారత మాజీ ఆర్మీ జవాన్లకు ఘన సన్మానం**



**జడ్చర్ల జూలై 26:**కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని జడ్చర్ల నియోజకవర్గంలోని రాజాపూర్ మండలంలో బిజెవైఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలి నిర్వహించారు. ఈ ర్యాలి లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పాల్గొన్నారు. అనంతరం భారత మాజీ ఆర్మీ జవాన్లను సన్మానించారు. ఈ సందర్భంగా రామచంద్ర రావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన భారత వీర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సేవలో, రక్షణ కోసం సేవలందించిన మాజీ ఆర్మీ జవాన్లను సత్కరించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానన్నారు.ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ, జిల్లా అధ్యక్షులు అలాగే ప్రతి బిజెవైఎం కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లోరామచంద్ర రావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం వీరోచితంగా పోరాడి, తమ పరాక్రమంతో పాకిస్తాన్ కు ముచ్చెమటలు పట్టించి, కార్గిల్ యుద్ధంలో భారత్ విజయం సాధించేందుకు వీరమరణం పొందిన అమరవీర జవాన్లకు మా ఘన నివాళులు అర్పించారు.1999లో కార్గిల్ ప్రాంతం నుంచి పాకిస్తాన్ ఉగ్రవాదులు మరియు చొరబాటుదారులు భారతదేశంలోకి ప్రవేశించే ప్రయత్నం చేశారు. ఇది భారతదేశంపై పాకిస్తాన్ చేసిన ఘోరమైన కుట్ర.ఈ దాడిని భారత సైన్యం ధైర్యంగా ఎదుర్కొంది. అప్పటి ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వంలో భారత సైన్యం ఓ మహత్తర విజయాన్ని సాధించింది. శత్రువులను తిప్పికొట్టి, కార్గిల్ లోని భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంది. ఈ యుద్ధంలో మన సైనికులు ప్రాణత్యాగాలు చేశారు. వారి ధైర్యం, వీరత్వం ఎప్పటికీ మరువలేనివి.ఈ రోజు దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మరియు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు మళ్లీ ఒకసారి భారత వీరజవాన్ల త్యాగాలను గుర్తు చేసుకుంటున్నాం. ఈ వేళ, చిన్నపిల్లలు కూడా పాల్గొంటూ దేశభక్తిని వ్యక్తపరుస్తున్నారు.భారత సైన్యం చేసిన త్యాగానికి గుర్తుగా, మనం జరుపుకుంటున్న కార్గిల్ విజయ దినోత్సవం భారత సైనిక వీరత్వానికి నిదర్శనం. ఇటీవల జరిగిన సర్జికల్ స్ట్రైక్‌లు, వైమానిక దాడులు, ఇతర ఆపరేషన్‌లు ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికే.పాకిస్తాన్ మళ్లీ మామూలుగా దాడి చేయగలిగే స్థితిలో లేదు. కానీ పరోక్షంగా ఉగ్రవాదుల ద్వారా భారత్‌పై దాడులు చేస్తున్నాయి. కానీ ఈ దేశం ఇప్పుడు మారిపోయింది. సైనికులే కాదు..ఈ దేశపు ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు దేశాన్ని రక్షించేందుకు సిద్ధంగా ఉన్నారు.ఈ కార్గిల్ విజయ దినోత్సవం మన యువతలో ఉత్సాహాన్ని, జాతీయతను పెంపొందించే అవకాశంగా ఉండాలన్నారు.

# అడుగడుగునా నిరాజనాలు.. అదిరిపోయేలా స్వాగతాలు

**పాలమూరు జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పర్యటనకు అపూర్వ స్పందన**

**మహబూబ్ నగర్ జులై 26(స్పైన్యూస్)** పాలమూరు జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పర్యటనకు అపూర్వ స్పందన లభించింది.ఎంపీ డీకే. అరుణమ్మ ఆధ్వర్యంలో జడ్చర్ల మీదుగా, అప్పన్నపల్లి నుంచి పాలమూరు పట్టణ పుర వీధుల గుండా భారీ ర్యాలీ కొనసాగింది.డీజే పాటలు, కార్యకర్తల కొలహలం నడుమ ముందుకు సాగిన బీజేపీ స్వాగత ర్యాలీ అంతకు ముందు అప్పన్నపల్లి ఆంజనేయస్వామి దేవాలయంలోపూజలు చేశారు మహబూబ్ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాంచందర్ రావు, ఎంపీ డీకే అరుణ నివాళులు అర్పించారు. అనంతరం భగీరథ కాలనీలో పార్టీ జెండా ఎగురావేశారు.ఆతరువాత పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వాంచారు. పార్టీ అధ్యక్షులు ఇక్కడి నుండి నారాయణ పేట జిల్లా పర్యటనకు వెళ్లారు.



